www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 303 సోమవారం, జూలై 14, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం




అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## కోట అస్తమయం...



**హైదరాబాద్, జులై 13:** తెలుగు చలనచిత్ర రంగంలో సంచలన న టుడు కోటా శ్రీనివాసరావు (83) క న్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆ యన ఈ తెల్లవారుజామున 4 గం టలకు హైదరాబాద్ ని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోటా శ్రీని వాసరావు దాదాపు 750కు పై గా సినిమాల్లో నటించారు. లెజెం డరీ నటుడి మృతితో తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.కోట శ్రీనివాస్ రావు సినీ ప్రస్థానం%ఔ%1978లో ప్రాణం ఖరీదు సిని మాతో సినీరంగ ప్రవేశం చేసిన కోటా 750కిపైగా చిత్రాల్లో నటించా రు. తన 4 దశాబ్దాల సినీ ప్రయాణంలో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా, కమెడియన్‌గా ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తొమ్మిది నది పురస్కారాలు అందుకున్న ఆయనను 2015లో కేంద్ర ప్రభు త్వం పద్మశ్రీ పురస్కారం అంది ంచింది. ఆయనకు ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడు కోటా ప్రసాద్ ఉన్నారు. 2010 జూన్ 21న రోడ్డుప్రమాదంలో ప్రసాద్ మృతిచెందారు.1942 జులై 10న మిగతా2లో



- ఇదే అదునుగా పక్కకు తప్పించాలని సంఘ్ ప్లాన్
- పార్టీ, ప్రభుత్వంపై పట్టుకోసం సంఘ్ పరివార్ పావులు
- ఎన్నికల ముందునుంచే వివాదం!
- పాలనపై పట్టుకోల్పోతున్న ప్రధాని నరేంద్ర మోదీ
- అందుకే 75 ఏండ్లకు రిటైర్మెంట్ అంశం తెరమీదికి
- నిలువరించేందుకు బీజేపీ, ప్రభుత్వ పెద్దల యత్నం

## ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

**హైదరాబాద్, జులై 13:** ఆరెస్సెస్, బీజేపీ.. రెండూ వేర్వేరు కాదు, శరీరాలు వేరైనా ఆత్మ ఒక్కటే అన్నట్టుగా రెండు వ్యవస్థలు కలిసి మెలిసి పనిచేస్తాయి. కానీ ఈ భావన ఇప్పుడు పూర్తిగా చెదిరిపోయింది. ఆరెస్సెస్ చెప్పినట్టే బీజేపీ వింటుందని గతంలో అనుకునేవారు. కానీ మోదీ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. బీజేపీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం వంటివి జరిగిపోయాయి. ప్రధాని, బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కొందరు ముఖ్య నేతలు కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆరెస్సెస్‌తో సంప్రదింపులు జరిపే సంప్రదాయానికి స్వస్తి పలికారని ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నది.మోదీ బలమైన నేతగా ఉండటంతో ఆరెస్సెస్ మిగతా2లో

## రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల నామినేట్



**న్యూఢిల్లీ, జులై 13:** దేశంలో రా జ్యసభకు ఖాళీ అయిన స్థానాల్లో నలుగురు కొత్త సభ్యుల నియామ కానికి ప్రక్రియ మొదలైంది. రాష్ట్ర ప తి ద్రౌపది ముర్ము తాజాగా ఆయా ఖాళీలకు నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. ఇప్పటికే పలు వురు సభ్యుల పదవీకాలం ముగి యడంతో వారి స్థానంలో కొత్త స భ్యులను నామినేట్ చేస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. సాహిత్యం , సైన్స్, కళలు, సామాజిక సేవ తది తర రంగాలలో విశేష సేవలందించి న ప్రముఖులను రాజ్యసభకు నా మినేట్ చేసే అధికారం రాష్ట్రపతికి ఉన్న విష యం విదితమే.రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(ఏ) ద్వారా సంక్రమించిన అధికారం తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా మిగతా2లో



## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు

- సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 13:**ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికిం ద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద యం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు మిగతా2లో




## మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, జులై 13:** మేడిపల్లిలోని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మల్లన్న గన్ మెన్లు గాల్లో కాల్పులు జరిపారు. అయితే ఈ దాడిపై మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కవిత, మిగతా2లో

## గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం

- పలు రైళ్లు నిలిపివేత



**చెన్నై జులై 13:** చెన్నై తిరువళ్లూరు సమీపంలో ఇంధనంతో వెళ్తున్న సరుకు రవాణా ( గూడ్స్) రైలులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పోర్టు నుండి చము రుతో వెళ్తున్న సరుకు రవాణా రైలులో అకస్మా త్తుగా పట్టాలు తప్పడంతో మంటలు చెలరే గాయని సమాచారం. ఎగసిపడుతున్న మంటల కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగతో కప్పబడి ఉంది. రైలులో ఇంధనం ఉన్నందున మంటలు మరింత వ్యాపిస్తాయని ఆందోళన చెందుతున్నారు అధికారులు. అగ్నిప్రమాదం మిగతా2లో

## ఆడబిడ్డలను ఆగౌరవించడమంటే ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం

- తీన్మార్ మల్లన్నపై శాసనమండలి చైర్మన్, డీజీపీకి ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు



**హైదరాబాద్,జులై 13:**ఆడబి డ్డలను ఎంతగానో గౌరవించే తెలం గాణలో చట్టసభలో సభ్యుడిగా ఉ న్న వ్యక్తి హేయమైన వ్యాఖ్యలు చే యడం దారుణమని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశా రు. తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై చర్య లు తీసుకోవాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి విజ్ఞ ప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని చైర్మన్ నివాసంలో గుత్తా సు ఖేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు మిగతా2లో

## బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్



2లో

## సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్



**హైదరాబాద్, జులై 13:** ప్రఖ్యాత నటుడు కోట శ్రీనివాసరావు మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విభిన్న మైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో మిగతా2లో

## కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం



**హైదరాబాద్ జులై 13:-** ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు ఈ తెల్లవారుజామున కన్ను మూసారు. కృష్ణా జిల్లా కంకి పాడులో 1942, జులై 10న జన్మించిన కోట శ్రీనివాసరావు మిగతా2లో

సోమవారం,
జూలై 14, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆరెస్సెస్ వర్సెస్ బీజేపీ..

(మొదటి పేజీ తరువాయి)

కూడా దాదాపు దశాబ్దకాలంగా మౌన ప్రేక్షకుడి పాత్ర పోషించింది. కానీ గతేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత మోదీ ప్రాభవం తగ్గుతున్నదని ఆరెస్సెస్‌కు అర్థమైంది. అంతే.. పార్టీపై పట్టుకోసం సంఘ్ తీవ్రంగా శ్రమిస్తున్నది. దీనిని నిలువరించేందుకు కొందరు బీజేపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ 75 ఏండ్ల అంశాన్ని తెరమీదికి తెచ్చారన్న చర్చ జరుగుతున్నది. **తగ్గిపోతున్న మోదీ ప్రాభవం** వాస్తవానికి ఆరెస్సెస్‌లో నిబంధనలు కచ్చితంగా పాటిస్తుంటారు. బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యవహారాల్లో సంఘ్ జోక్యం చేసుకోవడం కూడా పరిపాటే. కానీ మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. మోదీ ప్రాబల్యం పెరిగిపోతుండగా, ఆరెస్సెస్‌తో సంబంధాలు దిగజారిపోయాయి. సంఘ్‌తో సంబంధం లేకుండా మోదీ చెప్పిందే వేదవాక్కు అనే స్థాయిలో హవా నడిచింది. కానీ 2024 ఎన్నికల నాటికి మోదీ ఇమేజ్ తగ్గిందని ఆరెస్సెస్ గుర్తించిందని చెప్తున్నారు. అందుకే క్రమంగా పార్టీపై తన పట్టును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నదని పేర్కొంటున్నారు. 2024 ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో సంఘ్‌కు కొత్త ఆయుధం దొరికినట్టయిందని, ఆ తర్వాత కూడా మోదీ తరుచూ పాలనలో తప్పిదాలు చేస్తుండటం మరింత కలిసి వచ్చిందని వివరిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌తో మోదీ డొల్లతనం బయటపడిందని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్‌లో భారత్‌కు ఎలాంటి నష్టం జరగలేదని ప్రభుత్వం చెప్తూ వచ్చింది. భారత్‌కు జరిగిన నష్టంపై ఒక్క ఆధారమైనా చూపగలరా? అంటూ జాతీయ భద్రతా సలహాదారుల అజిత్ ధోవల్ సవాల్ విసిరారు. కానీ, సైనికాధికారులు ఇందుకు విరుద్ధంగా ప్రకటనలు చేశారు. భారత్‌కు ఎంత నష్టం జరిగిందనేది ముఖ్యం కాదని, పైలట్లు అందరూ తిరిగి వచ్చారని, వ్యూహాత్మక తప్పిదాలను వెంటనే సవరించుకున్నామని సీడీఎస్ అనిల్ చౌహాన్ ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పారు. తాము ఒప్పందాలపై సంతకాలు చేస్తుంటామని, కానీ ఆయుధాలు సమయానికి తమ చేతికి అందవని సాక్షాత్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముందే ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెగేసి చెప్పారు. దేశ రక్షణ విషయాల్లోనే అధికారులు ఇలా బహిరంగంగా విమర్శించడం అంటే మోదీ ప్రభుత్వాన్ని పట్టించుకోనట్టేనని ఆరెస్సెస్ భావిస్తున్నదట. ఈ పరిణామాల నేపథ్యంలోనే మోదీ రిటైర్మెంట్‌ను తెరమీదికి తెచ్చినట్టు సమాచారం. 'ఆరెస్సెస్, బీజేపీ మధ్య 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు నుంచే ఆధిపత్య పోరు నడుస్తున్నది. తామే గెలవాలని రెండు వైపులా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. టగ్ ఆఫ్ వార్ కారణంగానే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి ఎన్నికలు ఆగిపోయాయి. మా మనిషి రావాలంటే, మా మనిషి రావాలని రెండు వ్యవస్థలూ ప్రయత్నిస్తున్నాయి' అని సీనియర్ ఆరెస్సెస్ నేత ఒకరు తెలిపారు. సంఘ్, బీజేపీ మధ్య ఇప్పట్లో సయోధ్య కుదిరే సూచనలు కనిపించడం లేదని, కాబట్టి ఇప్పట్లో జాతీయ అధ్యక్షుడి ఎంపిక జరగదని స్పష్టం చేశారు. **డల్ అయిన అమిత్ షా..** ప్రస్తుతం అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో అమిత్ షా ప్రభావం తగ్గిందనేది బహిరంగ రహస్యం. ప్రస్తుతం ఆయన వయసు దాదాపు 60 ఏండ్లే. ఇంకా 15 ఏండ్లు కొనసాగే అవకాశం ఉన్నది. కానీ ఆయన తన రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి చెప్పడం అనుమానాలకు తావిస్తున్నది. వాస్తవానికి పార్టీలో అయినా, ప్రభుత్వంలో అయినా మోదీ ఉంటేనే అమిత్ షాకు విలువ. మోదీ లేకుంటే అమిత్ షా ఉండే పరిస్థితి లేదు. కాబట్టి అమిత్ షా తన రిటైర్మెంట్ గురించి మాట్లాడుతున్నారంటే.. మోదీ రిటైర్మెంట్ దగ్గర పడ్డట్టేనని సీనియర్లు చర్చించుకుంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల చేస్తున్న విమర్శలు, నర్మగర్భ వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చుతున్నాయని అంటున్నారు. దేశంలో సంపద ధనికుల దగ్గరే పోగవుతున్నదని, తమ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందని ఆయన ఇటీవల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇక తాజాగా '11 ఏండ్లలో మీరు చూసింది న్యూస్ రీల్ మాత్రమే, అసలు సినిమా ముందుంది' అంటూ వ్యాఖ్యానించారు. దీనిని బట్టి ప్రధాని మార్పు ఖాయమని, కొత్త నేత సారథ్యంలో మరింత చురుగ్గా పనిచేస్తామని చెప్తున్నారని విశ్లేషిస్తున్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా మోదీకి 75 ఏండ్ల వయసు నిబంధన నుంచి మినహాయింపు ఉన్నదని మోహన్ భాగవత్ గతంలో వ్యాఖ్యానించారని, కానీ ఇప్పుడు ఎవరైనా రిటైర్ కావాల్సిందేనని పరోక్షంగా అల్టిమేటం జారీ చేశారని చెప్తున్నారు. ఈ పరిణామాలన్నింటి దృష్ట్యా మోదీ రిటైర్మెంట్ ఖాయమని ఆరెస్సెస్ వర్గాలు చెప్తున్నాయి. విద్యాసాగర్‌రావు, వెంకయ్యనాయుడు, మురళీ మనోహర్ జోషి, యశ్వంత్ సిన్హా తరహాలోనే మోదీని కూడా సాగనంపుతారని స్పష్టం చేస్తున్నాయి. **మోదీ మద్దతుదారులు ఇలా..** మోదీ మద్దతుదారులు మాత్రం 75 ఏండ్ల నిబంధనేమీ లేదని, మోదీ కొనసాగుతారని చెప్పుకుంటున్నారు. 'నేను జాతీయ అధ్యక్షుడిగా పనిచేశాను. కానీ ఇప్పటివరకు పార్టీలో 75 ఏండ్ల నిబంధన ఏమీ లేదు. అలాంటి నిర్ణయం కూడా తీసుకోలేదు. పార్టీ రాజ్యాంగంలోనూ ఎక్కడా పొందుపరుచలేదు' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ బల్లగుద్దిమరీ చెప్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సైతం ఓ సందర్భంలో 'పార్టీ రాజ్యాంగంలో ఇలాంటి నిబంధన లేదు' అని స్పష్టం చేశారు. మరికొందరు కర్ణాటక మాజీ సీఎం సిద్దరామయ్య ఉదంతాన్ని ఉదహరిస్తున్నారు. 2019లో ఆయన 76 ఏండ్ల వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని చెప్తున్నారు. సంఘ్‌లో శారీరకంగా ఫిట్‌గా ఉన్నంత కాలం పనిచేస్తారని, వయసు పరిగణనలోకి తీసుకోరని చెప్తున్నారు. గతంలో ఆరెస్సెస్ చీఫ్‌లుగా పనిచేసినవారు 79 ఏండ్ల వరకు పనిచేశారని అంటున్నారు. ఇదే సిద్ధాంతం బీజేపీకీ వర్తిస్తుందని, కాబట్టి 75 ఏండ్ల నిబంధన లేదని స్పష్టం చేస్తున్నారు. మొత్తంగా రిటైర్మెంట్ వయసు అటు ఆరెస్సెస్, ఇటు బీజేపీ మధ్య కొత్త వివాదాన్ని తెచ్చిపెట్టిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. **ఆరెస్సెస్, బీజేపీ 'టగ్ ఆఫ్ వార్'** 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నుంచే బీజేపీ, ఆరెస్సెస్ మధ్య పొసగడం లేదని సంఘ్ వర్గాలు తెలిపాయి. పార్టీని తన గుప్పిట్లోకి తీసుకునేందుకు సంఘ్ ప్రయత్నిస్తున్నదని చెప్తున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర అధ్యక్ష ఎన్నికలను పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుందని పేర్కొంటున్నారు. తెలంగాణలో అధ్యక్ష పదవి ఈటల రాజేందర్‌కు ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. చివరికి రామచందర్‌రావును ఎంపిక చేశారు. ఏపీ అధ్యక్ష ఎన్నిక సమయంలోనూ బీజేపీలో అనేక కొత్త పేర్లు బయటికి వచ్చినా, ఆరెస్సెస్‌తో అనుబంధం ఉన్న మాధవ్‌నే ఎంపిక చేశారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి. ఇలా మెల్లగా పార్టీని తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలని ఆరెస్సెస్ భావిస్తున్నట్టు బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. అయితే దీని ని నిలువరించేందుకు బీజేపీ నేతలు సైతం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. అందుకే బీజేపీ జాతీయ అధ్యక్షుడి పదవి ఇంకా ఎంపిక కాలేదని చెప్తున్నారు. ఇంతకాలం కుర్చీని ఖాళీగా ఉండటం కూడా ఇదే మొదటిసారి అని చెప్పుకుంటున్నారు. సమయానికి పదవులు మారిపోతుంటాయని, ఈసారి ఇలా జరగలేదంటే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణ కొనసాగడానికి ఇదొక నిదర్శనమని వెల్లడిస్తున్నారు.

## ఆడబిడ్డలను అగౌరవించడమంటే
# ఇలాంటి వ్యాఖ్యలే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

లేఖతో పాటు తనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలతో కూడిన పెన్ డ్రైవ్ అందజేశారు. చైర్మన్‌కు ఉన్న విచక్షణ అధికారాలను ఉప యోగించి తీన్మార్ మల్లన్న సభ్య త్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తీన్మార్ మల్లన్న తనపై చే సిన వ్యాఖ్యలను శాసన మండలి ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ కాల్పు లు జరపలే తెలంగాణ ఉద్యమం ఉ వ్వెత్తున సాగుతోన్న రోజుల్లోనూ పోలీసులు, నాయకుల గన్ మెన్లు ఏ ఒక్క రోజు కాల్పులు జరిపిన దా ఖలాలు లేవని ఎమ్మెల్సీ కవిత అ న్నారు. ఆదివారం మండలి చైర్మన్ ను కలిసి ఫిర్యాదు చేసిన అనంత రం ఆయన నివాసం ఎదుట మీడి యాతో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యా ఖ్యలపై నిరసన తెలిపేందుకు జాగృ తి కార్యకర్తలు ఆయన కార్యాల యానికి వెళ్లారని తెలిపారు. వాళ్లు దాడి చేస్తేనే తమ వాళ్లు ప్రతిదాడి చేశారని ఇం తమాత్రానికే గన్ ఫైర్ చేస్తారా అని ప్రశ్నించారు. ఒక ఆడ బిడ్డ ప్రశ్నిస్తే సహించలేకపోతున్నా రా అని నిలదీశారు. తాను ఎట్టి ప రిస్థితుల్లోనూ ఊరుకోబోనని తేల్చి చెప్పారు. తాను మామూలు ఆడబి డ్డను కాదు, అగ్గిరవ్వను అని హె చ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి కు టుంబ సభ్యులను సోషల్ మీడి యాలో పోస్ట్ పెట్టారని ఇద్దరు మ హిళా జర్నలిస్టులను అరెస్టు చేశా రని తనపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్య లు చేసినా సీఎం ఎందుకు స్పందిం చలేదని ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులపై ఒకతీరు, తెలంగాణ ఆ డబిడ్డనైన తన వ్యక్తిత్త హననానికి పాల్పడ్డ వారిపై మరోలా వ్యవహరి స్తారా అని నిలదీశారు. తీన్మార్ మ ల్లన్నపై సీఎం చర్యలు తీసుకోకపో తే ఈ వ్యాఖ్యలు వెనుక ఆయన ఉ న్నారని భావించాల్సి వస్తుందన్నా రు. జాగృతి కార్యకర్తలపై కాల్పుల ఘట నను సీరియస్ గా తీసుకోవాలన్నా రు. సీఎం, డీజీపీ వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాల న్నారు. ఎమ్మెల్సీనైనా తనపై చేసిన వ్యాఖ్యలనే పట్టించుకోకపోతే సా ధారణ మహిళల పరిస్థితి ఏమిట న్నారు. తాను ఏడాదిన్నరగా బీసీల కోసం ఉద్యమిస్తున్నానని.. ఏ ఒక్క రోజు కూడా తాను తీన్మార్ మల్లన్న ను ఒక్కమాట కూడా అనలేదన్నా రు. అలాంటప్పుడు తనపై అనుచి త వ్యాఖ్యలు చేయాల్సిన అవస రం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలతో రాజకీయాల్లోకి రావా లంటేనే మహిళలు భయపడే పరి స్థితి ఇలాంటి ఘటనలతో ఉత్పన్న మవుతుందన్నారు. తీన్మార్ మల్ల న్న బీసీ కాబట్టి ఏది పడితే అది మాట్లాడితే చెల్లుతుందని అను కోవడం సరికాదన్నారు. కాల్పుల ఘటన వెనుక ప్రభు త్వమే ఉంది%ొ% తెలంగాణ జాగృ తి కార్యకర్తల ఘటన వెనుక ప్రభు త్వ హస్తం ఉందని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఆరోపించారు. జాగృతి కార్యకర్తలపై కాల్పులు, దాడి, తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా వ్యా ఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చ ర్యలు తీసుకోవాలని కోరుతూ డీజీ పీ ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. ఆదివారం లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఐజీ రమణ కుమార్ ను కలిసి ఫి ర్యాదు అందజేశారు. అనంతరం ఎ మ్మెల్సీ కవిత మీడియాతో మాట్లా డుతూ, తనపై అనుచిత వ్యాఖ్య లు చేసిన తీన్మార్ మల్లన్నపై కంప్లైంట్ చెయ్యడానికి డీజీపీ ఆఫీసుకు వ చ్చానన్నారు. జాగృతి కార్యకర్తలపై తొపాకులతో కాల్పులు జరిపించిం ది తీన్మార్ మల్లన్న నా, లేక ప్రభు త్వమా అనేది తెలియాలన్నారు. సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. ఇంత పెద్ద ఘటనపై ఫిర్యాదు చే యడానికి వస్తే డీజీపీ ఆఫీస్ కు రా లేదు అంటే దీని వెనుక ప్రభుత్వమే ఉందన్న అ నుమానం కలుగుతుం దన్నారు. తీన్మార్ మల్లన్న ఆదేశాల తోనే గన్ మెన్ కాల్పులు జరిపా రని, గన్ మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు.

# కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖుల సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల టాలీవుడ్ ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేసారు. చిరంజీవి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, ప్రకాష్ రాజ్, ఆర్ నారాయణ మూర్తి, రాజీవ్ కనకాల, వందేమాతరం శ్రీనివాస్, తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాత బండ్ల గణేష్, పరుచూరి వెంకటేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్, నిర్మాత అచ్చిరెడ్డి, శివాజీ రాజా, రావు రమేష్, సీనియర్ నటులు మురళి మోహన్ తదితరులు కోట భౌతిక కాయానికి నివాళులర్పించారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, సినీ నటులు పవన్ కళ్యాణ్ కోట భౌతిక కాయానికి నివాళులర్పించి 'ఆయన మరణ వార్త విని బాధ కలిగింది. నాకు చాలా ఇష్టమైన వ్యక్తి కోట శ్రీనివాసరావు. ఏదైనా అభిప్రాయం చెప్పాలంటే నిర్మోహన్మాటంగా చెప్పేస్తారు. అత్తారింటికి దారేది సినిమాలో ఆయనతో కలిసి నటించాను. ఏమైనా ఇబ్బంది పడుతున్నారా అని అడిగితే చనిపోయేంతవరకు నటిస్తారని చెప్పారు. ఆయన మాటలు నన్ను కదిరించాయి. బాబు మోహన్ తో కలిసి ఎన్నో అద్భుతమైన చిత్రాల్లో ఆయన నటించారు. వారి ఇద్దరి కాంబినేషన్ చాలా బాగుండేది. ఎలాంటి పాత్రనైనా అవలీలగా చేయగల గొప్ప నటులు కోట శ్రీనివాసరావు గారు.

# సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయింది: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెరగని ముద్ర వేసుకున్న విలక్షణ నటుడు కోటా అని కేసీఆర్ పేర్కొన్నారు. సినిమా రంగం ఒక గొప్ప నటున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేస్తూ.. కోట గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు కూడా సంతాపం ప్రకటించారు. ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుంచుకునేలా ఉంటాయని హరీశ్ రావు అన్నారు. ఇక సినిమాటోగ్రఫీ శాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా కోట శ్రీనివాసరావు మృతి వార్త తల్లడిల్లేలా చేసిందని పేర్కొన్నారు. విలక్షణ పాత్రలతో ప్రేక్షకుల అభిమానాన్ని, ప్రశంసలను పొందారు. నాలుగు దశాబ్దాల సినీ జీవితంలో 750కి పైగా చిత్రాల్లో వివిధ పాత్రలు పోషించి ప్రత్యేక గుర్తింపు పొందారు. పద్మశ్రీ పురస్కారంతో పాటు తొమ్మిది నంది అవార్డులు ఆయన నటనా ప్రతిభకు లభించిన గౌరవాలు అని తలసాని అన్నారు. కోటా మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీరని లోటుకు లోనైంది.

# కోట అస్తమయం...

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జ న్మించారు. బాల్యం నుంచి నాటకాలంటే చాలా ఆసక్తి కనబడి రిచే వారు. 1978లో 'ప్రాణం ఖరీదు'తో సినీరంగంలోకి అరంగ్రేటం చేశా రు. కోట శ్రీనివాసరావుకు దర్శక నిర్మాత క్రాంతికుమార్ తొలి అవ కాశం ఇచ్చారు. తన నటన, డైలాగ్ డెలివరీతో విశేష గుర్తింపు తె చ్చుకున్నారు. ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా, హాస్యం, విలనిజం, సెంటిమెంట్, పౌరాణిక%శీ% ఇలా ఏ తరహా పాత్రనైనా తన దైన శైలిలో పండించారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకముందు స్టేట్‌బ్యాంకులో పనిచేశారు. సినిమాల్లోనే కాదు.. రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసుకున్నారు. 1990లలో బీజేపీలో చేరిన ఆయన 1999-2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు. వృద్ధాప్య సమ స్యల కారణంగా ఇటీవల కాలంలో సినిమాలకు దూరంగా ఉంటు న్నారు. 2023లో వచ్చిన 'సువర్ణ సుందరి' ఆయన చివరి చిత్రం. ప్రతిఘటన, గాయం, తీర్పు, లిటిల్ సోల్జర్స్, గణేష్, చిన్నా, ఆ న లుగురు, పెళ్లైన కొత్తలో చిత్రాలకు గాను నంది అవార్డులు అందుకున్నారు.

# రాజ్యసభకు నలుగురు కొత్త సభ్యుల నామినేట్

(మొదటి పేజీ తరువాయి)

లాయర్ ఉజ్వల్ నిగమ్, సదా నందన్, హర్షవర్ధన్, మీనాక్షి జైన్ లను రాజ్యసభ సభ్యులుగా నామి నేట్ చేశారు. నామినేట్ అయిన వారిలో ఉజ్వల్ దేవరావు నికమ్.. 26/11 ముంబై ఉగ్రవాద దాడులతో సహా అనేక ఉన్నత స్థాయి క్రిమినల్ కేసులను వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్. ఇక సదానందన్ మాస్తే కేరళలో అ ట్టడుగు వర్గాలకు దశాబ్దాలుగా సే వలు అందిస్తున్న సామాజిక కార్య కర్త, విద్యావేత్త. హర్ష్ వర్ధన్ ష్రింగ్లా భారత మాజీ విదేశాంగ కార్యదర్శి, దౌత్యవేత్త. డాక్టర్ మీనాక్షి జైన్ ప్ర ముఖ చరిత్రకారిణి, విద్యావేత్త కా వడం గమనార్హం.

# ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి రాష్ట్రం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలుపుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.ద

# మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కేస్తాం: తీన్మార్ మల్లన్న

(మొదటి పేజీ తరువాయి)

ఆమె కుటుంబం హత్యయత్నానికి పాల్పడ్డారని ఆరోపించారు. కవిత అనుచరుల దాడిలో తన చేతికి గాయమైందని.. తన గన్‌మెన్ నుంచి తుపాకీ లాక్కొని కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. "ఈ తరహా దాడులతో బిసిల ను, అణగారిన వర్గాలను అధికారంలోకి తీసుకొచ్చేందుకు మేం చేసే ప్రయత్నం కొంచెం కూడా తగ్గదు. ఇలాంటి వాటికి నేను భయపడను. మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తాం. రాసి పెట్టుకో ండి.. రానున్న మూడేళ్లలో మిమ్మల్ని రాజకీయంగా పాతాళానికి తొక్కే బాధ్యత మాది. బీసిల సమస్య ల పరిష్కారానికి ప్రభుత్వానికి మేం సలహాలు ఇస్తున్నాం. పొరపాట్లు జరిగితే ప్రభుత్వం సరి చేసుకు ంటోంది కవితకు ఎందుకు బాధ. ఉనికి కోసం కెసిఆర్‌ను అడగాలి. కెసిఆర్, కెటిఆర్‌పై ఉన్న కోపం మాపై చూపిస్తామంటే ఎలా? ఇలాంటి దాడులతో ప్రజల్లో చులకన అవుతారు. సహచర ఎమ్మెల్సీపై దాడులకు ప్రేరేపించిన కవిత ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి" అని అన్నారు.

# బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారు: జగన్

**అమరావతి, జూలై 13:** మహిళలపై దాడి శాడిజానికి పరాకాష్ట అని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ సిపి నేతలపై వరుస దాడులు చేయించడమే కాదని బిసి మహిళా నేతలపై నిస్సిగ్గుగా దాడులు చేయిస్తున్నారని అన్నారు. టిడిపి గూండాల దాడులపై



జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ..బిసి వర్గానికి చెందిన ఉప్పాల హారికపై దాడి చేయిస్తారా? ఇలా చేయడం ఏమన్నా గొప్పపనా? అని ప్రశ్నించారు. దీన్ని పరిపాలన అనరు ఎపి సిఎం చంద్రబాబునాయుడు శాడిజం అంటారని అన్నారు. రాజకీయ పార్టీగా తమ కార్యక్రమాలు తాము చేసుకోకూడదా? అని మహిళా నేతల కార్యక్రమానికి హాజరు కాకూడదా అని నిలదీశారు. తమ నేతలను ఎందుకు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చిందని, కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలోనూ తమరు ఇలాగే చేయిస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలున్నా సొంతింటికి వెళ్లనీయడం లేదని, నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ ఇంటిపైనా ప్లాన్ ప్రకారం దాడి చేయించారని, ప్రసన్న కుమార్ రెడ్డి ఎదురు కేసు పెట్టారని తెలియజేశారు. దాడి చేయించిన ఎమ్మెల్యేపై, అనుచరులపై ఎలాంటి చర్యలు లేవు అని విమర్శించారు. ఇది శాడిజం? పైశాచికత్వం కాదా? అని రాజకీయ కక్షలతో దుష్ట సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారనిజగన్ ధ్వజమెత్తారు.

# గూడ్స్ రైలులో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక దళం, వెంటనే భారీ ఎత్తున చేరుకొని మంట లను ఆర్పడానికి చాలా కష్టపడుతోంది. మంట లను ఆర్పడానికి 10కి పైగా అగ్నిమాపక యంత్రాలతో మోహరించారు. మంటల కారణంగా అరక్కోణం మీదుగా వచ్చిన సెంట్రల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను వివిధ ప్రదేశాలలో నిలిపివేశారు. అలాగే, ఉదయం 5.50 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ వందే భారత్ రైలును చెన్నై సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. ఉదయం 6 గంటలకు బయలుదేరాల్సిన మైసూర్ శతాబ్ది రైలును కూడా నిలిపివేశారు. దీని ప్రకారం చెన్నై సెంట్రల్ నుండి కర్ణాటక, వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లను నిలిపివేశారు. దీనితో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురివుతున్నారు.

# ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలి

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, జూలై 13, (పీపుల్స్ న్యూస్) :** ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆదివారం సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యువజన విభాగం వారు ' యువ ధ్వని 2025 ఉద్యోగ మేళా ' హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, ఎస్ఈఎ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. 40 కంపనీల ప్రతినిధులు స్టాల్స్ ను ఏర్పాటు చేసారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగులు హాజరైనారు, అన్ని స్టాల్స్ ను పరిశీలించి వివిధ కంపనీల ప్రతినిధులతో మాట్లాడి, ప్రోత్సహించి కొంతమందికి ఉద్యోగాలలో అవకాశం వచ్చినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, యువ ధ్వని ప్రతినిధులు యామిని కాళీమాత, చంద్ర కాళీమాత, పవన్ తివారి, సత్య రాయప్రోలు, చంద్ర మౌళి, ప్రసన్న హరి, శరన్ కందాల, ఎస్ఈఎ సభ్యులు, యువజన విభాగం, వివిధ కంపెనీల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీసీ టీవీ కెమెరాలు, క్రైమ్ బృందాలు, షీ టీమ్ బృందాలతో పటిష్ట నిఘా







**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూలై 13, (పీపుల్స్ న్యూస్ )** ఈవ్ టీజర్లను అదుపులో ఉంచడానికి సీసీ టీవీ కెమెరాలు, క్రైమ్ బృందాలు , షీ టీమ్ బృందాలతో పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ డిజి , కమిషనర్ ఆఫ్ పోలీస్, సి.వి. ఆనంద్ అన్నారు. సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ డిజి , కమిషనర్ ఆఫ్ పోలీస్, సి.వి. ఆనంద్ , అధికారులతో కలసి శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయాన్ని సందర్శించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు క్యూ లైన్లు, రూట్ మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ కమిషనర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. చైన్ స్నాచర్లు, పిక్ పాకెటర్లు కమిషనర్ తెలిపారు. ఈ పర్యటనలో జాయింట్ సీపీ ట్రాఫిక్ డి. జోయల్ డెవీస్ , డిసిపి నార్త్ జోన్ ఎస్. రష్మి పెరుమాల్, డిసిపి స్పెషల్ బ్రాంచ్ కె. అపూర్వారావు, డిసిపి డిడి శ్వేత , డిసిపి ట్రాఫిక్ రాహుల్ హెగ్డే, డిసిపి హెడ్ క్వార్టర్స్ రక్షితి కృష్ణ మూర్తి, డిసిపి సెంట్రల్ జోన్ శిల్పా వళి, డిసిపి ఈస్ట్ జోన్ బి. బాలస్వామి, డిసిపి సౌత్ ఈస్ట్ జోన్ ఎస్. చైతన్య కుమార్, డిసిపి టాస్క్ ఫోర్స్ వైవిఎస్. సుధీంద్ర,. ఇతర అధికారులు పాల్గొన్నారు

# బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారు



**టీపీసీసీ అధికార ప్రతినిధి**
**డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూలై 13, (పీపుల్స్ న్యూస్ ) :** నూతనంగా ప్రతిష్ఠించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శీతలంబ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అరిష్టం ఏర్పడినప్పుడు, కలరా, మశూచి లాంటి వ్యాధులు ఆ ఊర్లోకి ప్రవేశించకుండా గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట చేస్తారని, దీనిని మహాలక్ష్మి అంశగా భావిస్తారన్నారు. ఈ బొడ్రాయి ప్రతిష్ఠిస్తే ఆ గ్రామానికే చలువ చేకూరుస్తుందని అన్నారు. ఇది గ్రామానికి ధ్వజస్థంభం లాంటిదని, ఈ బొడ్రాయి ప్రతిష్ఠించే ఆ గ్రామంలోని ప్రజలకు శుభం చేకూరుతుందని పేర్కొన్నారు. పెళ్లిళ్లు చేసుకుని వెళ్లి వేరే చోట ఉండే ఇంటి ఆడపడుచులందరినీ పిలిపిస్తారని ఆడపడుచుల ఆశీస్సులు గ్రామానికి కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, ఇమ్ము, రాము గౌడ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొంపల్లి జయభేరిలో గుంతల మయంగా మారిన అంతర్గత రోడ్లు



**కుత్బుల్లాపూర్, జూలై 13 :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జయభేరిలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. ఇటీవల వర్షాలు పడుతున్న క్రమంలో గుంతల మయంగా మారిన రోడ్లపై గుంతల్లో వర్షపు నీరు నిండిపోయి బురదమయంగా దర్శనమిస్తుంది. వాహనదారులు, పాదాచారులు కాలనీలో రోడ్లపై రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు అధికారులకు కాలనీవాసులు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పరిస్థితి లేదని వాపోతున్నారు. ఎటు చూసినా బహుళ అంతస్థుల నిర్మాణాలు, 60 ఫీట్ల రోడ్లు ఈ కాలనీలో ఉంటాయి. కానీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలమయంగా మారిన రోడ్లతోపాటు డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యతో సతమతమవుతున్నమని.. దీనికితోడు వర్షాకాలంలో దోమల బెడద అధికంగా ఉంటుందని నివారణచర్యలకు కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లలో సీట్లు దొరక్క బీసీ విద్యార్థుల ఇక్కట్లు.. సీఎంకు లేఖ



**ముషీరాబాద్, జూలై 13 :** గ్రేటర్ హైదరాబాద్‌లో సహా జిల్లాల్లోని బీసీ హాస్టళ్లలో సీట్లు లభించక బీసీ విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. వెంటనే ప్రభుత్వం 20 శాతం సీట్లను పెంచాలని, కొత్తగా 100 బీసీ హాస్టల్స్‌ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా హాస్టళ్లు మంజూరు చేసి బీసి విద్యార్థులను ఆదుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాశారు. గ్రేటర్ హైదరాబాద్‌లో హాస్టల్ సీట్లు లభించక విద్యార్థులు కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో నిద్రపోతున్నారని, అక్కడే స్నానాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కార్యాలయం నిర్లక్ష్యం మూలంగా విద్యార్థుల జీవితాలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు సమస్య తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం లేదని, మహబూబ్ నగర్, నల్గొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులు పెట్టుకున్నారని తెలిపారు. సీట్లు రాక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారని, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ప్రస్తుతం కొనసాగుతున్న హాస్టళ్లల్లో 20 శాతం సీట్లు పెంచాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు

# ప్రజల గుండెల్లో పదిలం కోట శ్రీనివాసరావు : నిర్మాత భరత్‌కుమార్

**ఇబ్రహింపట్నం :** పద్మశ్రీ అవార్డు గ్రహిత, విలక్షణ సీనియర్ సినీ నటుడు, మాజీ ఎమ్మెల్యే కోట



శ్రీనివాసరావు తెలుగు ప్రజల గుండెల్లో స్థానం సంపదించుకోన్నారని సినీ నిర్మాత అంకతి భరత్ కుమార్‌అన్నారు. కోట శ్రీనివాసరావు మృతి పట్ల ఆదివారం ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ కూడలి వద్ద కోట చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో సినీరంగ ప్రవేశం చేసిన కోట 'ఆహా నా పెళ్లంట' సినిమాతో తిరుగులేని నటుడిగా కొనసాగిన కోట ప్రతిఘటన చిత్రంతో మంచి గుర్తింపు పొందారన్నారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు మరణం సినిమా రంగంలోనేకాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో తీవ్ర విషాదం నింపిందన్నారు. నివాళి అర్పించిన వారిలో సినీ ఆర్టిస్టులు రాధరపు ప్రభాకర్, అరె రమేష్, కళాభిమానులు కారం ఇంద్రయ్య, అరె సురేందర్, పుప్పాల రాజేష్, బుక్య కైలాష్, అందుగుల నాగేష్, బస మల్లేశ్, అందుగుల ప్రవీణ్, దోనికెన జగదీష్ ఉన్నారు.

# ఒకే టూర్‌లో ఐదు జ్యోతిర్లింగాల దర్శనంతో పాటు జన్మభూమిని వీక్షించొచ్చు




**మహాకాళేశ్వర్ :** పర్యాటకులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. అంబేద్కర్ యాత్ర విత్ పంచ జ్యోతిర్లింగ దర్శనం పేరుతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ ప్యాకేజీలో పర్యటన తొమ్మిది రోజుల పాటు సాగనున్నది. భారత్? గౌరవ్ రైలులో ప్రయాణం ఉంటుంది. ఈ పర్యటనలో అంబేద్కర్ జన్మభూమితో పాటు మహాకాళేశ్వర్?, ఓంకారేశ్వర్?, త్రయంబకేశ్వర్?, భీమ్?శంకర్?, ఘృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాలను దర్శించుకునే అవకాశం ఉంది. సికింద్రాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముద్కేడ్, నాందేడ్, పూర్ణ రైల్వే స్టేషన్లలో పర్యాటకులు రైలు ఎక్కేందుకు వీలు కల్పించింది. ఈ ప్యాకేజీలో పర్యటన ఆగస్టు 16న మొదలు కానున్నది. పర్యటన సాగేదిలా..ఈ నెల ఆగస్టు 16న తొలిరోజు మధ్యాహ్నం 2 గంటలకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుతుంది. రెండోరోజు ఉదయం 8 గంటలకు రైలు నాగ్‌పూర్‌కు చేరుతుంది. హెూటల్‌కు చేరుకొని దీక్షాభూమిని సందర్శిస్తారు. ఈ దీక్షభూమికి అంబేద్కర్ జీవితంలోనే కాదు బౌద్ధంలోనూ ప్రత్యేక స్థానం ఉంటుంది. 1956 అక్టోబర్ 14న అంబేద్కర్‌తో పాటు సుమారు నాలుగు లక్షల మంది ఇక్కడే బౌద్ధ దీక్ష తీసుకున్నారు. ఇక అదే రోజు అవకాశం ఉంటే స్వామి నారాయణ్ మందిరాన్ని దర్శిస్తారు. తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని రాత్రి 8 గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలుదేరుతారు. మూడోరోజు ఉదయం 10 గంటలకు ఉజ్జయినికి చేరుకుంటారు. హెూటల్‌కు చేరుకొని ఫ్రెషప్ అయ్యాక ఉజ్జయిని మహాకాళేశ్వర్ దర్శించుకుంటారు. రాత్రి ఉజ్జయినిలోనే బస ఉంటుంది. నాలుగో రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయ్యాక రోడ్డు మార్గం ద్వారా అంబేద్కర్ జన్మస్థలానికి వెళ్తారు. దీన్నే జన్మభూమిగా పిలుస్తుంటారు. మధ్యాహ్నం తర్వాత ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగ దర్శనానికి వెళ్తారు. అక్కడి నుంచి నాసిక్‌కు బయలుదేరుతారు. ఐదోరోజు సాయంత్రం నాసిక్‌కు చేరుకొని రాత్రి అక్కడే హెూటల్‌లో బస ఉంటుంది. ఇక ఆరో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అయ్యాక హెూటల్ రూమ్ చెక్ అవుట్ చేసి త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకుంటారు. తిరిగి నాసిక్ రైల్వేష్టషన్‌కు చేరుకొని పుణేకు బయలుదేరి వెళ్తారు. ఏడోరోజు వేకువ జామున పుణే చేరుకొని హెూటల్‌కు వెళ్తారు. రెడీ అయ్యాక భీమ శంకర్ జ్యోతిర్లింగ క్షేత్రం దర్శానికి వెళ్తారు. ఆ తర్వాత తిరిగి రైల్వేస్టేషన్‌కు చేరుకొని ఔరంగాబాద్‌కు ప్రయాణం మొదలుపెడుతారు. ఎనిమిదో రోజు ఉదయం ఔరంగాబాద్‌కు చేరుకుంటారు. అనంతరం హెూటల్‌కు చేరుకొని.. అనంతరం ఘృష్ణేశ్వర్ దర్శనానికి వెళ్తారు. దర్శనం అయ్యాక తిరిగి సాయంత్రం 4గంటలకు తిరుగు ప్రయాణం మొదలవుతుంది. తొమ్మిదో రోజు ఉదయం సికింద్రాబాద్‌కు రైలు చేరుకోవడంతో పర్యటన ముగుస్తుంది. టికెట్ ధరలు ఇలా..ఈ అంబేద్కర్ యాత్ర విత్ పంచ జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని మూడు కేటగిరిల్లో ఐఆర్‌సీటీసీ అందుబాటులో ఉంచింది. ఎకానమి కేటగిరిలో డబుల్, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.14,700 చెల్లించాల్సి ఉంటుంది. ఐదేళ్ల-11 సంవత్సరాల మధ్య పిల్లలకు రూ.13,700 చెల్లిస్తే సరిపోతుంది. స్టాండర్డ్ కేటగిరిలో డబుల్, ట్రిపుల్ షేరింగ్‌లో రూ.22,900.. పిల్లలకు రూ.21,700 ఉండగా.. కంఫర్ట్ కేటగిరిలో రూ.29,990.. పిల్లలకు రూ.28,400 ధర నిర్ణయించారు. ఎకానమి కేటగిరిలో రైలులో స్లీపర్ క్లాస్‌లో ప్రయాణం, నాన్ ఏసీ గదుల్లో వసతి ఉంటుంది. హెూటల్ రూమ్ చెక్ అవుట్ చేసి త్రయంబకేశ్వర్ జ్యోతిర్లింగాన్ని స్టాండర్డ్ కేటగిరిలో థర్డ్ ఏసీ క్లాస్‌లో ప్రయాణం, ఏసీ రూమ్‌లో వసతిని ఏర్పాటు చేస్తారు. కంఫర్ట్ కేటగిరిలో సెకండ్ ఏసీలో ప్రయాణం, ఏసీ గదుల్లో వసతి సౌకర్యం ఉంటుంది. ఈ ప్యాకేజీలోనే హెూటల్‌లో వసతి, టీ, టిఫిన్?, లంచ్?, డిన్నర్ సౌకర్యం ఉంటుంది. అలాగే, ట్రావెల్ ఇన్సూరెన్స్ వర్తించడంతో పాటు టూర్ ఎస్కార్ట్, సెక్యూరిటీ సౌకర్యా లు కల్పిస్తారు. ఈ రైలులో

# న్యాయవాది కాల్చివేత



## బీహార్‌లో నాలుగుకు చేరిన కాల్పుల మృతులు


**పాట్నా:** బీహార్‌లో కాల్పుల మోత మోగుతున్నది. తాజాగా ఒక న్యాయవాదిని దుండగులు కాల్చి చంపారు. దీంతో గత 24 గంటల్లో కాల్పుల్లో నలుగురు మరణించడం కలకం రేపింది. పాట్నాలోని సుల్తాన్‌పూర్ ప్రాంతంలో నివసిస్తున్న 58 ఏళ్ల జితేంద్ర కుమార్ మహతో న్యాయవాది. ఆదివారం యథావిధిగా టీ తాగేందుకు రోజూ వెళ్లే షాపు వద్దకు అతడు వెళ్లాడు. టీ తాగిన తర్వాత ఇంటికి తిరిగి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఆయనపై మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన జితేంద్ర కుమార్‌ను హాస్పిటల్‌కు తరలించగా అతడు మరణించాడు. కాల్పులు జరిగిన ప్రాంతం నుంచి మూడు బుల్లెట్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గత రెండేళ్లుగామూడు రౌండ్లు కాల్పులు జరిపారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న న్యాయవాది వృత్తిలో చురుగ్గా లేడని పోలీస్ అధికారి తెలిపారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న బీహార్‌లో గత 24 గంటల్లో కాల్పుల సంఘటనల్లో నలుగురు మరణించడం కలకలం రేపింది.

పీపుల్స్ న్యూస్ దినపత్రిక


# అక్రమ గదులకు వ్యూహాలు..! ?

**- పెద్ద మొత్తంలో నిర్మాణ సామాగ్రి.**
**- పట్టించుకోని రెవెన్యూ అధికారులు.**






**కుత్బుల్లాపూర్ : జూలై 13 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ స్థలాలే లక్ష్యంగా కొందరు కబ్జా రాయుళ్లు రాత్రికి రాత్రి అక్రమ గదులను నిర్మించి లక్షల రూపాయలకు పేద ప్రజలకు విక్రయిస్తున్నారు. తాజాగా మల్లంపేట కొత్తచెరువు ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో ఓ వ్యక్తి పెద్ద ఎత్తున భవన నిర్మాణ సామాగ్రిని తరలించాడు. ఆ ప్రాంతంలో గదులను ఏర్పాటు చేసి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ గదులు నిర్మాణం చేయగా స్పందించిన అప్పటి రెవెన్యూ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి అక్రమంగా నిర్మించిన గదులను అప్పటికప్పుడే నేలమట్టం చేశారు. అధికారులు ఇప్పుడు కూడా ఈ ప్రాంతంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.





**రాజకీయ నాయకుల అండదండలేనా..!?**
మల్లంపేట కొత్తచెరువు ఎఫ్ టి ఎల్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలకు సమీపంలో ప్రభుత్వ స్థలం ఉంది. దీనిని కబ్జా కబ్జా చేసి శరవేగంగా గదులు నిర్మాణం జరుగుతున్నాయి. వీటి నిర్మాణాలు వెనుక రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం వినిపిస్తుంది. రెవెన్యూ అధికారుల అండదండలతోనే కబ్జారాయుళ్లు ప్రభుత్వ స్థలాలను మింగేస్తున్నారు.




**చర్యలకు ఉపక్రమించేది ఎప్పుడు..!?**
మల్లంపేట ప్రాంతంలో జరుగుతున్న ప్రభుత్వ భూమి కబ్జాపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. నగరంలో ఏ మూలనకు వెళ్లిన భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే అదునుగా కొందరు కబ్జారాయుళ్లు వారి తెలివితేటలను ప్రదర్శిస్తూ.. కోట్ల రూపాయలు వెనుక వేసుకుంటున్నారు. కొత్త చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనుకునే రకరకాల ప్రయత్నాలు చేస్తూ.. చేస్తున్నట్లు తెలుస్తోంది. అసలు ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమనకు పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి సింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బండారు శ్రావణి కి వినతిపత్రం





**అనంతపురం :** బిజెపిశింగనమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ముఖ్య ఉద్దేశం సింగనమల నియోజక వర్గంలోనిప్రతి మండల కేంద్రంలో ఉన్నటువంటి లైబ్రరీలో ఉద్యోగ ప్రిపరేషన్ కోసం కావలసిన పుస్తకాలను ఉంచవలసిందిగా ఉదాహరణకు టీ ఇ టి. డి ఎస్ సి, గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్ 3,గ్రూప్4,రైల్వే జాబ్స్,సాఫ్ట్ వెర్ ఇంజినీరింగ్, ఐఏఎస్,ఐపీఎస్ జాబ్ లకు పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉంచవలసిందిగా మరియు పుట్టుకతో అంగవైకల్యం. కలిగినవికలాంగులకు, ఇంటర్ టు పీజీ వరకు ఉన్న వికలాంగులకు పించిని 6000 నుండి 10000 వరకు పెంచాలని, వారి ఖర్చుల దృష్ట్యా మరియు గవర్నమెంట్ హాస్టల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని పుట్లూరు మండల కేంద్రంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ ద్వారా వంగనూరు నుండి పుట్లూరు మరియు నిట్టూరు నుండి పుట్లూరు మధ్యలో ఉన్న పల్లెలకు ఈ పైపు లైన్లు మరమ్మత్తు చేసి నీరు తాగునీరు ఇబ్బంది లేకుండా ఇవ్వవలసిందిగా రైతులకు అదనపు ఆదాయ కొరకు,పొలం గట్టులలో ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, టేకు, శ్రీ గంధం, తాటి చెట్లు ఇష్టంగా రైతులకు ఇవ్వవలసిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఎమ్మెల్యే బండారు శ్రావణ శ్రీ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్వరూపు, మోద్దుగల గంగాధర్, గురజాల రాజశేఖర్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎంవి.సుబ్బయ్య,రమేష్ మరియుకార్యకర్తలు పాల్గొనడం జరిగింది


## కురబలకోట మండల జనసేనా పల్లె బాటలో పాల్గొన్నా ఇంఛార్జి పోతుల సాయి నాథ్






**మదనపల్లి :**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేనా పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా తంబళ్ళ పల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండల వ్యా ప్తంగా నిన్న రాత్రి జనసేన పార్టీ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పోతుల సాయినాథ్ ఆధ్వర్యంలో కురబలకోట మండలం అంగళ్ళు గ్రామం లో మండల జనసేనా టిం పల్లె బాట కార్యక్రమం మలిపెద్ది వారిపల్లెలో ఇండ్లు ఇండ్లు తిరిగి ప్రజల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు గ్రామంలో సమస్యలు పెన్షన్ల్లు వస్తున్నాయాని అడిగి తెలుసుకున్నారు ఈ జనసేనా పల్లె బాట కార్యక్రమంలో గల్లా అంజి. కాకర్ల సుదీర్ శెట్టి రంగనాథ్. అంజి. ఇర్ఫాన్. పూల రామచంద్ర. బండి వినోద్. ఉదయ్ కుమార్ రెడ్డి. పత్తేహరిబాబు. శెట్టి చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు



**కర్నూలు :** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి




**హాలగుంద :** ఆదివారం సందర్బంగా దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు గిరిస్వామి మనోహర్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం చేసారు భారీ సంఖ్యలో భక్తులు హాజరు కావడం జరిగింది ఏర్పాటు చేశారు

## దేవీపట్నం : గోదావరి వరద కారణంగా పర్యటక బోట్లు నిలిపివేత



**అల్లూరు జిల్లా :** దేవీపట్నం మండలంలో గోదావరి వరద అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో పర్యాటకబోట్లు గోదావరి నదిలో తిరగకూడదని, ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో నిలిపివేసినట్లు టూరిజం శాఖ అధికారి ఆదివారం తెలిపారు. పాపికొండలు విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. గోదావరి వరద తగ్గే వరకు పర్యాటక బోట్లు తిరగవని తెలిపారు.

## అడ్డతీగల: రెండు కార్లు ఢీ



**అల్లూరు జిల్లా :** అడ్డతీగల మండలం మిట్లపాలెం సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురెదురుగా ప్రయాణిస్తున్న కార్లు ఢీకొనగా నలుగురు వ్యక్తులు స్వల్ప గాయాలతో బయట పడ్డారని స్థానికులు తెలిపారు. రంప చోడవరం నుంచి రాజా వొమ్మంగి వెళ్తున్న వాహనం, అడ్డతీగల నుంచి రంపచోడవరం వస్తున్న వాహనాలు ఢీకొన్నయని స్థానికులు వెల్లడించారు

# మానవజాతికి అత్యంత సమీప బంధువులు

**(14 జూలై "ప్రపంచ చింపాంజీల దినం" సందర్భంగా)**

మానవజాతితో 98 శాతం వరకు అత్యంత సమీప పోలికలతో జన్యువులను కలిగి ఉంటాయి చింపాంజీలు. కేంద్ర ఆఫ్రికా దేశాల్లో అధికంగా కనిపించే చింపాంజీలు వన్య ప్రాణులుగా అడవుల్లో నివసిస్తూ ఉంటాయి. చింపాంజీలను అధ్యయనం చేయడానికి, పరిశోధనలు చేయడానికి తన జీవితాన్ని ఆసాంతం అర్పించిన డా జానె గుడ్ఆల్ అనే వనిత చింపాంజీల ఉనికి, జీవనశైలి పట్ల చేసిన కృషి అనన్య సామాన్యం. 65 ఏండ్ల క్రితం 14 జూలై 1960 రోజున టాంజానియాలోని గోంబె నేషనల్ పార్కులోకి ప్రవేశించి తన పరిశోధనలను ప్రారంభించింది. అడవుల్లో చింపాంజీల ప్రవర్తన, సమూహాల మధ్య సమన్వయ సహకారం,ఆ అరుదైన జంతువుల జీవన సరళి, వాటిని కాపాడవలసిన అవసరం పట్ల అవగాహన కల్పించడానికి జానె చేసిన సాధన వెలకట్టలేనిది.డా: జానె గుడ్ఆల్ చేసిన కృషిని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 14 జూలై రోజున "ప్రపంచ చింపాంజీల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది.

**అంతరించే జాతుల జాబితాలో చింపాంజీలు:**

ప్రపంచవ్యాప్తంగా చింపాంజీల సంఖ్య పరిమితంగా ఉండడమే కాకుండా క్రమంగా తగ్గడం గమనించబడింది. అందువల్లనే చింపాంజీలను అంతరించే జాతుల జాబితాలోకి చేర్చడం జరిగింది. నేడు ప్రపంచ దేశాల్లో 1.7 నుంచి 3.0 లక్షల వరకు చింపాంజీలు ఉండవచ్చని అంచనా. వీటి సంఖ్య సాలీనా 3,000 వరకు తగ్గడం జరుగుతున్నాయి. ఇలా క్రమంగా తగ్గడానికి కారణాలుగా అక్రమ రవాణా, వేట, అడవుల నరికివేత, అక్రమ వ్యాపారం, ఆవాసాల కొరత, కార్చిచ్చులు, అక్రమంగా సాధు జంతువులుగా పెంచుకోవడం,పలు రకాల వ్యాధులకు గురి కావడం లాంటివి పేర్కొనబడినవి. సగటున 50 ఏండ్ల వరకు బతక గలిగే చింపాంజీలు అడవుల్లో దాదాపు 12 నుండి 150 వరకు గుంపులు, గుంపులుగా సహజీవనం చేస్తుంటాయి. చింపాంజీలు అడవుల్లో పండ్లు, ఆకులు, చెట్ల ఇతర భాగాలను తినడమే కాకుండా క్రిమికీటకాలు, పక్షులు, గుడ్లు, ఇతర చిన్న చిన్న జంతువులను కూడా తింటూ సర్వభక్షకులుగా వర్గీకరించబడ్డాయి.మానవుల డిఎన్ఏ జన్యువులతో 98 శాతం పోలి ఉన్న మన అత్యంత సమీప బంధువులు చింపాంజీలు మాత్రమే అని గమనించి వాటిని కాపాడుకోవడానికి అడవులను కాపాడడం, అతిక్రమించి వేట లేదా రవాణాను కట్టడి చేయడం, వాటికి వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం,వాటి ఆవాసాలను కాపాడడం, కార్చిచ్చులు రాకుండా చూడడం లాంటి చర్యలు తీసుకొని అంతరించకుండా రాబోయే తరాలకు అనేక లక్షల చింపాంజీల జాతిని బహుకరిస్తూ, అతి ముఖ్యమైన జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# నటనకు 'కోటలు' కట్టిన కోట శ్రీనివాస రావు

**(ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు తుది శ్వాస విడిచిన సందర్భంగా అక్షర నివాళి)**

10 జూలై 1942న ఆంధ్ర ప్రదేశ్‌లోని కంకిపాడు గ్రామంలో జన్మించారు. కోట శ్రీనివాసరావును వైద్యుడిని చేయాలని తలిచిన తండ్రి ప్రముఖ వైద్యులు సీతారామాంజనేయులు ఆకాంక్షకు వ్యతిరేకంగా నటనలో మక్కువతో కళాశాల జీవితంలోనే నాటకాల్లో పలు పాత్రలను వేయడం, ప్రేక్షకులను మెప్పించడంతో నటననే వృత్తిగా మార్చుకోవడం జరిగింది. బి. ఎస్సీ. పూర్తి చేసిన పిదప నాటకాలు ఆడుతూనే స్టేట్ బ్యాంక్ ఉద్యోగిగా సేవలు అందించారు. రుక్మిణిని వివాహమాడిన కోట శ్రీనివాసరావుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తన సోదరుడు కోట శంకర్రావు కూడా సినీ నటుడిగానే పేరు తెచ్చుకున్నారు. తన 83వ ఏట 13 జూలై 2025న వేకువ జామున హైదరాబాదులో తుది శ్వాస విడిచిన వేళ తెలుగు సినిమా తల్లి కన్నీరు కార్చుతున్నది.

**750కి పైగా సినిమాల ఘన చరిత్ర:**

1978లో క్రాంతి కుమార్ నిర్మించిన "ప్రాణం ఖరీదు" అనే సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసి మొత్తంగా తెలుగు, కన్నడ, తమిళ,మళయాలీ,హిందీ సినిమాల్లో కలుపుకొని దాదాపు 750కి పైగా సినిమాల్లో నటించిన కోట శ్రీనివాసరావు అసమాన ప్రతిభను ప్రదర్శించిన కోట వారు తెలుగు నాటక రంగాన్ని కూడా సుసంపన్నం చేశారు. రాజకీయ నాయకుడిగా 1999 – 2004 మధ్య ఎంఎల్ఏగా కూడా ప్రజా సేవ చేసిన కోట సినీ నటుడిగా ప్రతినాయకుడు, క్యారెక్టర్ నటుడు, హాస్య, సహాయ నటుడిగా తన సత్తా చాటుకొని తొమ్మిది రాష్ట్ర నంది అవార్డులు, అల్లు రామలింగయ్య పురస్కారం, సైమా అవార్డులతో పాటు 2015లో భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం కూడా పొందారు.

**పాత్ర ఏదైనా, ప్రతిభ అనన్య సామాన్యమే :**

నటనకు జీవం పోశారు.అసమాన ప్రతిభను తెరపై పండించారు. కోట శ్రీనివాస్ రావు నటనకు పెట్టింది పేరు. కరుడుగట్టిన విలన్, తండ్రి, హాస్య నటన, తాత, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఏ పాత్రలోనైనా అవలీలగా ఒదిగిపోయే ప్రతిభ ఆయనకే సొంతం. నటనకు కోట్లు కట్టిన కోట శ్రీనివాస్ రావు కుమారుడు కోట వెంకట ఆంజనేయులు 2010లో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో మానసికంగా కుంగి పోయారు. తాను నటించిన వందల సినిమాల్లో అనగనగా ఒక రోజు, మామ గారు, బొమ్మరిల్లు, ఛత్రపతి, రెడీ, ఆ నలుగురు, ఆమె, హలో బ్రదర్, గాయం, శివ, ప్రతిఘటన, అర నా పెళ్లంటా, గణేష్, మల్లీశ్వరి, అతడు, అత్తారింటికి దారేది, సన్ ఆఫ్ సత్యమూర్తి, రక్త చరిత్ర, రేపటి పౌరులు లాంటి అనేక సినిమాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు సహితం పొందారు. అహ నా పెళ్లంటా సినిమాలో పిసినారి ప్రతినాయక ప్రాత్రలోనైనా, మామ గారు సినిమాలో హాస్య నటుడి పాత్రలోనైనా, యోగి సినిమాలో విలన్ పాత్రలోనైనా, గబ్బర్ సింగ్ సినిమాలో క్యారెక్టర్ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతూ ప్రేక్షక లోకం అభిమానాన్ని చూరగొన్నారు. విడుదలకు సిద్ధంగా ఉన్న హరిహర వీరమల్లు సినిమాలో కూడా కోట నటించారు.అలనాటి రంగారావు, నాటి సత్యనారాయణ లాంటి ప్రతి నాయకులకు ప్రత్యామ్నాయంగా విలన్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిపోయారు. నటనకు కోట్లు కట్టిన కోట, నేటి తరం నటులకు మార్గ నిర్దేశనం చేస్తూ, తన అద్భుత ప్రతిభ నటులకు పాఠాలుగా మారాలని, వారి ఆత్మ శాంతికి ప్రార్థనలు చేస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## సిపిఐ రంగయ్య ఆద్వర్యం లో గణంగ కామ్రేడ్ యెంగమ నాయుడు 28వ వర్ధంతి

**తాడిపత్రి :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం నంద్యాల రోడ్డు నందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగినది కావున ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కనీసం వేతనం నెలకి 26,000 చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులను స్కీం వర్కర్ ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలి జాతీయ ఆస్తులు అమ్మకాని నిలిపివేయాలని ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అలాగే గతంలో ఉన్నటువంటి కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేస్తూ కొత్త చట్టాలన్నీ తేవడం ద్వారా అనేక రకమైనటి కార్మికులకు దుర్భారమైనటువంటి చట్టాలు తీసుకురావడంతోటి ఆదాని అంబానీ లకు ఉపయోగపడేలా చట్టాలను చేస్తూ కేంద్ర రాష్ట్రాలు పరిపాలిస్తున్నటువంటి గౌరవ నాయకులకు వివిధ రకాల లో పనిచేస్తున్నటువంటి కార్మికులు విన్నపం ఏమంటే మీరు తెచ్చినటువంటి చట్టాలలో మాకు ఎలాంటి ఉపయోగాలు లేవు కాబట్టి ముందున్నటువంటి చట్టాల ను పునరుద్ధించాలని యావత్ ప్రజలు కార్మికులు కోరుకుం టున్నా అటువంటి విషయాలు మీ దృష్టికి రాలేదేమో కానీ ఇక్కడ ప్రజలు పూర్తిగా ప్రజానీకానికి సరైనటువంటి పద్ధతిలో వారికి న్యాయం చేకూర్చే విధంగా చట్టాలు తీసుకుని రావాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి ఏ నాగ రంగయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ఓబులేసు ఎర్రప్ప నాగార్జున మహిళా నాయకులు రాములమ్మ మంగమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు



## తాడపత్రి ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె కు మద్దతు తెలిపిన తాడపత్రి పట్టణ సిపిఐ నాయకులు చిరంజీవి యాదవ్

**తాడిపత్రి :**తాడిపత్రి పట్టణం లో సి ఐ టి యూ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులకు సమాన వేతనం ఇవ్వాల ని చేపట్టిన నిరసన సమ్మె దీక్ష కు తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి కార్యదర్శి చిరంజీవి యాదవ్ బృంద పాల్గొని మద్దతు తెలుపుతూ సంగీబావంతెల్పుతు చిరంజీవి మాట్లాడుతూ ఇంజనీరి కార్మికులకు సమాన పనికి సమానవేతనం జీ ఓ నెంబర్ 36 ప్రకారం ఇవ్వాలని ప్రోగ్రాంలో పాల్గొని తాడపత్రి పట్టణ సిపిఐ పార్టీ సమితి ద్వారా మద్దతు తెలపడం జరిగినది పట్టణ సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, అబ్రహం, నాగార్జున తదితరులు. పాల్గొన్నారు





# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిపిఆర్ఎస్ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ

**ఏలూరు :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) సేవలను సోమవారం 14.7.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూలై 14వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్ ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.



## చింతలపూడి మండలం గెలగలపల్లి ఊర చెరువు దగ్గర అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**ఏలూరు :**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం వెలగలపల్లి ఊర చెరువు దగ్గర తెలంగాణ రాష్ట్రానికి చెందిన సత్తుపల్లి డిపో ఏపీ 20 జెడ్0029గల ఆర్టీసీ బస్సు సత్తుపల్లి నుండి ఏలూరు వెళుతుండగా రోడ్డుపై పెద్ద గొయ్యను తప్పించబోగ స్టీరింగ్ కంట్రోల్ అవ్వక పక్కనే ఉన్న మామిడి చెట్టును ఢీ కొట్టిందని డ్రైవర్ మీడియా తెలిపారు. బస్సులో 30 మంది ప్రయాణించగా వారిలోసుమారు 12 మందికి ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా వారిని108 లో చింతలపూడి గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. మిగతా ప్రయాణికులను వేరే ఆర్టీసీ బస్సులో తరలించారు ప్రస్తుతం ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం లేదు.





సోమవారం, జులై 14, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక 




# అక్రమ నిర్మాణాలలో... అధికారులకు వాటా..!!

## ప్లాట్ నెంబర్ 128 లో అధికారులకు 6 లక్షలా..! ?

**కుత్బుల్లాపూర్ : జులై 13 (పీపుల్స్ న్యూస్)**

ఒకవైపు ప్రభుత్వం అందజేస్తున్న వేతనాలు తీసుకుంటూ.. వారు పనిచేస్తున్న శాఖకే కన్నం వేస్తున్న ప్రభుత్వ అధికారుల బాగోతాలు బట్టబయలు కానున్నాయి. సర్కిల్ 26 పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న అధికారుల పై ప్రజల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి నిర్మాణదారులతో కుమ్మక్కై లక్షల్లో వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. గాజులరామారం బాటా షోరూం పక్కన ఓ నిర్మాణదారుడు గాం2 కు అనుమతి తీసుకుని ఎలాంటి అనుమతి లేకుండా ఓ భారీ సెల్లార్ తో ఆటో %+%ం3 నిర్మాణాన్ని పూర్తి కమర్షియల్ భవనం తీర్చిదిద్దాడు. విషయం పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల దృష్టికి వెళ్లడంతో ఆ నిర్మాణాన్ని కాపాడుకునే బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకున్నట్లు తెలుస్తోంది



**అక్షరాల ఆరు లక్షలు..**
**ముస్తాబైన మూడంతస్తులు.!**

అక్రమ నిర్మాణాలను గుర్తించి కట్టడు చేయవలసిన అధికారులే.. అక్రమ నిర్మాణాలకు అండదండలు అందిస్తూ లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. గతంలో అధికారులకు ఏదైనా అక్రమ నిర్మాణం పై ఫిర్యాదు వస్తే వెంటనే తనకి నిర్వహించి తగిన చర్యలకు ఉపక్రమించేటటువంటి అధికారులు ప్రస్తుతం రూటు మార్చారు. అక్రమార్కులతో చేతులు కలిపి లక్షల్లో డబ్బులు గుంజుతున్నారు. ప్లాట్ నెంబర్ 128 గాజులరామారంలో జరుగుతున్న అక్రమ నిర్మాణం దగ్గర పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్షరాల ఆరు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ప్రజల పేర్కొంటున్నారు. ఇంత బహిరంగంగా వారు అక్రమార్కులతో చేతులు కలిపినప్పటికీ పై స్థాయి అధికారులు వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేకపోతున్నారని ప్రశ్న ప్రజలలో బలంగా ఉంది. బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ నిర్మాణాలను కట్టడి చేసి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాల్సిన వారు వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకోవడం సమంజసం కాదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**పనులు నిలిపివేసినట్లు యాక్టింగ్..!**

128 గాజులరామారంలో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై కొందరు స్థానికులు ఫిర్యాదు చేయగా స్పందించిన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు పనులను నిలిపివేసినట్లు యాక్టింగ్ లో మునిగి తేలుతున్నారు. సదరు నిర్మానుదారుడు దగ్గర నుండి పెద్ద ఎత్తున ముడుపులు అందడంతో... ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఆ నిర్మాణాన్ని చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలను పరిశీలించి సీజ్ చేయడము, ఆ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవడం జరిగేది. కానీ ప్రస్తుతం కొందరు అవినీతి పరులైన పట్టణ ప్రణాళిక విభాగపు అధికారుల వలన యావత్ శాఖ కే మచ్చ చచ్చే విధంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు ఈ ప్రాంతం పెద్ద చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


పీపుల్స్ న్యూస్
www.peoplesnews.in
05 Jul 2025 - Page 4

అధికారులు..
అక్రమ సంపాదన.?

- హడావుడిగా రంగులు. వెలిసిన to tolet.!
- అక్రమ నిర్మాణాలకు అండగా అధికారులు.!
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు.

చేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ప్రజల ఫిర్యాదులు చేసిన పట్టించుకోరా..! ?

బాటా షోరూం పక్కన సదరు నిర్మాణదారుడు %+%ం2 నిర్మాణానికి అనుమతి తీసుకుని ఎలాంటి అనుమతులేని ఓ భారీ సెల్లార్ తో పాటు అదనంగా మరో అంతస్తును నిర్మాణదారుడు నిర్మించారు. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఈ భవనంపై పలువురు స్థానిక ప్రజలు గాజులరామారం సర్కిల్ 26 పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులకు, 26 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ నిర్మాణం జరుగుతుంటే... అధికారులు చేయాల్సిన పనిని సామాన్య ప్రజలు గుర్తు చేస్తున్నప్పటికీ ఇంకా మొద్దు నిద్ర వీడకపోవడం మరింత బాధాకరమైన ప్రజలు హెచ్చరిస్తున్నారు.



# అబ్బురం అమోఘం చిన్నారి నృత్యం




**షాద్ నగర్ జులై13:**షాద్ నగర్,మధురమైన గానాలతో చేసిన చిన్నారి అక్షయ కూచిపూడి నృత్యం చూపారులను ఎంతగానో అలరించింది. గురు పూర్ణిమ ను పురస్కరించుకొని హైదరాబాద్ బిల్లా ఆడిటోరియం లో శ్రీ రాజరాజేశ్వరి భరత కళా సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రబోదయ డాన్స్ అండ్ మ్యూజిక్ షాద్నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య గురువు రంజు ప్రవీణ శిష్యురాలు అక్షయ ఒక పరి ఒక పరి వయ్యారమే.. అంటూ అభినయ ఆహాభావాలతో అలభరించిన నృత్యం చూపరులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో నాట్య గురువు మాట్లాడుతూ... సాంప్రదాయ మైనటువంటి ఈ కళ పట్ల అభిమానంతో శిక్షణ అందిస్తున్న తల్లిదండ్రులను వారు అభినందిస్తూ. విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. నాట్య గురువు రంజు ప్రవీణ ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. అలాగే చక్కటి ప్రదర్శనను ప్రదర్శించిన విద్యార్థులకు, ప్రశంసా పత్రం, మెమెంటోళ్లను శ్రీ రాజరాజేశ్వరి భరత కళ సేవా సమితి నిర్వాహకుల చేతుల మీదుగా అందించారు.

# శ్రీశ్రీమైసమ్మ,తాయమ్మ,పూజలో పాల్గొన్ననర్వ మాజీ సర్పంచ్,బంగ్లా స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డి



**నారాయణపేట జిల్లా:**నర్వ మండల కేంద్రంలోని గ్రామ దేవతలు శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ. తాయమ్మ, కర్రెమ్మ, కెంచమ్మ వార్ల పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్న నర్వ మాజీ సర్పంచ్ శ్రీమతి బంగ్లా స్వాతి లక్ష్మీకాంత్ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,డాక్టర్, బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు, అనంతరం డాక్టరేట్ అవార్డు పొందిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి గారిని సన్మానించిన ,,,డాక్టర్ .కృష్ణయ్య గారు

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా కంచె భాస్కర్



**నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం:** శ్రీ భక్త మార్కండేయ స్వామి కమ్యూనిటీ హాల్ లో ధన్వాడ పద్మశాలి సంఘం నూతన అధ్యక్ష ఎన్నికలో కంచె భాస్కర్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా పద్మశాలి కులస్తులు నూతన అధ్యక్షుడికి సన్మానం నిర్వహించారు

# నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు ఎన్నికైన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్

## శబాష్ మాస్టర్ అహ్మద్ ఖాన్




**షాద్ నగర్ జులై 13:**వై ఎమ్ సిఅకాడ ీమీ అధ్యర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ని విజయవాడ పట్టణం లో ఈ నెల 20 వ తారీకు జరగనున్న నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ యంగ్ అండ్ డైనమిక్ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ఖాన్ మాట్లాడు తూ నేషనల్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు కు నన్ను ఎన్నుకున్నందుకు వై ఎమ్ సి అకాడ మీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 20 వ తేదిన విజయవాడ లోని గజ్జల సరోజినీ దేవి ఫంక్షన్ హాల్లో సినీ హీరో భానుచందర్ చేతులమీదుగా ఈ అవార్డ్స్ అందజేస్తున్నారని తెలిపారు.

# మక్తల్ లో,వాటర్ హీటర్ షార్ట్ సర్క్యూట్

## కావడంతో ఇంట్లో మంటలు చెలరేగి 13 ఏళ్ల బాలిక సజీవ దహనమైన విషాద ఘటన



**నారాయణపేట జిల్లా:** మక్తల్ పట్టణం నందిని నగర్లో ఆది వారం జరిగింది. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకా రం, మక్తల్ శివా రులోని నందిని నగర్కు చెందిన కిష్టప్ప, సుజాత దంపతులు చిన్న పాటి ఇంట్లో ని వా స ం ఉంటున్నా రు. మేస్త్రీ పని చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న ఈ దంపతులు రోజు మాదిరిగా ఉదయం పనుల కోసం బయటకు వెళ్లారు. వారి పెద్ద కుమార్తె భానుప్రియ అలియాస్ భవాని (13) ఇంట్లో ఉండగా, చిన్న కూతురు సమీపంలోని పిల్లలతో ఆడుకోవడానికి బయటకు వెళ్లింది.భానుప్రియకు మతిస్థిమితం అంతంత మాత్రంగానే ఉండి, సరిగా కండ్లు కనిపించని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయింది. తల్లిదండ్రులు ఇంట్లోని వాటర్ హీటర్ ఆన్ చేసి వదిలి వెళ్లి ఉండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. కరెంట్ తిరిగి వచ్చినప్పుడు హీటర్ అధికంగా వేడెక్కి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. పరిస్థితిని అర్థం చేసుకోలేని భానుప్రియ ఇంట్లోనే ఉండిపోయి మంటల్లో చిక్కుకొని సజీవ దహనమైంది. ఇంటికి కొంత దూరంలో ఆడుకుంటున్న చెల్లెలు ఇంటి వైపు మంటలు వస్తున్నట్లు గమనించి, పొరుగు వారికి సమాచారం ఇచ్చింది.

# జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్: కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :**జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్ రైతులకు అందుబాటులో ఉన్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.పాపన్నపేట మండలం లక్ష్మీ నగరం గ్రామంలో ఆదివారం పురుగుల మందుల దుకాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.యూరియా,కాంప్లెక్స్ ఎరువుల నిల్వ,అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు,దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు.ప్రస్తుతం యూరియా,కాంప్లెక్స్ ఎరువులు,పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధం గా,వివిధపంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా, ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయబడు తోందన్నారు. జిల్లా




మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను,ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని



ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి, వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :**రైతులకు నిరంతరాయంగా విద్యుత్ ను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది,దానికి తగ్గట్లు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ సరఫరాలో లోటు పాట్లు తలెత్తినా ఎడల యుద్ధ ప్రాతిపదికన సమస్యను



పరిష్కరించడంతో పాటు మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది పనితీరు భేష్: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,జూలై13 :** అన్ని పని దినాల్లో అందుబాటులో వైద్య అధికారులు సిబ్బంది సేవలు బాగున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు కితాబు నిచ్చారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది పనితీరు బేష్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.పీహెచ్ సీ లోని హాజరు పట్టికను పరిశీలించారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్లు ( Inpatients ) , అవుట్ పేషెంట్లు (Outpatients )ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై



ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో



వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతి దేవాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన: రాజ్ కుమార్ రెడ్డి

## గురుస్వాములతో కలిసి దేవాలయ నిర్మాణ కొలతల పరిశీలన

**నారాయణపేట జిల్లా / :**నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్డులో ఉన్న శబరి పీఠం దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించనున్న శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి సంబంధించిన కొలతలను ఆదివారం దేవాలయ నిర్వాహకులు, గురుస్వాములతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



పరిశీలించారు. త్వరలోనే శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి గురుస్వాములు, భక్తులతో కలిసి శంకుస్థాపన చేస్తామని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శబరి పీఠం ప్రాంగణంలో గణపతి ఆలయాన్ని నిర్మించాలని జనవరి మాసంలో రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని, కోరిన వెంటనే గణపతి దేవాలయ నిర్మాణానికి సహకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాకర్ల భీమయ్య, అప్పి, జంగిటి వెంకటేష్, బాబు, తిప్పన్న, కృష్ణ, బాలు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు

**నారాయణపేట జిల్లా /** నారాయణపేట జిల్లా ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు తెలిపారు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నియమాల పై, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగల పట్ల జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు మాట్లాడుతూ.ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివిధ గ్రామాల నుండి సంతకు వచ్చే సమయంలో ఇంట్లో ఒకరు తప్పకుండా ఉండేలా చూసుకోవాలని లేని యెడల బంగారు విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలని సూచించారు. షాపింగ్కు , బ్యాంక్ కు వచ్చే సమయంలో





అప్రమత్తంగా ఉంటూ తమ విలువైన వస్తువులను డబ్బులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు అనేక రూపాలలో ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా బ్యాంక్ ఖాతాల వివరాలు ఓటీపీలు, ఆధార్, పాన్ వంటి వ్యక్తిగత సమాచారం పొంది ఖాతాలో డబ్బులు కాజేస్తున్నారు సోషల్ మీడియా ఫోన్ కాల్స్, ఫేక్ లింక్స్ ద్వారా మోసాల పాల్పడుతున్నారు. అలాంటి వారి పట్ల




అప్రమత్తంగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో దయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేష్ , ఇమానియల్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**నారాయణపేట జిల్లా / :** నారా యణపేట ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అభ్య సించిన ఇంటర్ 2008-2010 బ్యాచ్ విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత మాధ్యమిక విద్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజు లక్ష్మీబాంకెట్స్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. తమ గురువులను పూలతో ఆహ్వానించి స్వాగతం పలకడం జరిగింది. వందమంది విద్యార్థులతో జ్ఞాపకాలని అనుభవాలను స్మృతులను గుర్తు చేసుకుంటూ ఎంత ఉత్సాహంతో ఆనందంతో రకరకాల అభిరుచులను పంచుకుంటూ ఎంతో ఆప్యాయంగా మృదువుగా సామాజిక స్పృహ తోటి ఆర్థిక అసమాన తలం తొలగించే విధంగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా, నిలిచే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఆనాటి ఉపాధ్యాయులు వసంత శ్రీలత శోభారాణి, సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణ హాజరు కావడం జరిగింది. జీవితంలో ఎదుర్కొనే సమస్యలను సమర్థవంతంగా ఎదురుకునేందుకు ప్రేరణ కల్పించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి



**నారాయణపేట జిల్లా:** ధన్వాడ మండ లం రెడ్డి సేవాసమితి కార్య వర్గం ఎన్నికలు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వై వెంకట రామారెడ్డి నాయకులు రాఘవేందర్ రెడ్డి చిట్టెం మాధవరెడ్డి సా ర ధ్య ం లో ఆదివారం నాడు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏకగ్రీవంగా జరిగాయి మండల రెడ్డి సేవా సమితి అధ్యక్షులుగా చీరల సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా టీ దామోదర్ రెడ్డి ఏ గోపాల్ రెడ్డి అనంతరెడ్డి ప్రధాన కార్యదర్శిగా వై సుదర్శన్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా రఘువీరా మనోహర్ రెడ్డి కోశాధికారిగా టీ నాగిరెడ్డి ఎన్నికయ్యారు సలహాదారులుగా ఆర్ వెంకట్ రెడ్డి గూడూరు సుదర్శన్ రెడ్డి సంజీవరెడ్డి తదితరులు ఎన్నికయ్యారు

# సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన చాడ వెంకట్ రెడ్డి





**హైదరాబాద్:** ఇంటిఇంటికి వెళ్లి పార్టీ లక్ష్యాలను వివరిస్తూ వారి వద్ద చందలను వసులు చేసి మహాసభలను జయప్రదం కోసం పని చెయ్యాలని కార్యకర్తలను కోరారు.హిమా యత్ నగర్ లో ఆదివారం జరిగిన మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం లో సీపీఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల లోగోను ఆవిష్కరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా సిపిఐ కార్యకర్తలు మేడ్చల్ జిల్లాలో పార్టీ అనేక బస్తిలను వేసి వేలాది మందికి గుడిసెలను వేసి భమ్ములను పంచిన చరిత్ర ఉందని ఆ చరిత్రను చెప్పుతూ,ప్రజల కోసం నిత్యం పని చేసే పార్టీ సిపిఐ అని ప్రచారం చెయ్యాలని రానున్న రోజులో మహాసభల అనంతరం ప్రభుత్వ భూములను పేదలకు పంచడానికి ఉద్యమం కొనసాగిస్తామని అన్నాడు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ. నర్సింహా, కలవేణి శంకర్, శ్రామిక మహిళా ఫోరం జాతీయ నాయకురాలు ప్రేమ్ పావని, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఈ. ఉమామహేష్ ,సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి,లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, డీహెచ్ పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనీల్ కుమార్,అధ్యక్షులు ఏసురత్నం ఏఐటీయూసీ సీనియర్ నేత రత్నాకర్ రావు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళి బోనాలు




**దేవరుప్పుల:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో ఆషాడ మాసం పురస్కరించుకొని మహంకాళి మారమ్మ తల్లిలకు యాదవ కులస్తులు నజర్ బోనం బోనాలు సమర్పించిన్నారు.గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆషాడ మాసం లో గ్రామంలోకి దుష్టశక్తులు శక్తులు రాకుండా మహంకాళి అమ్మవార్ల దీవెనలు ఉండాలని ఆషాడ మాసంలో మహంకాళి తల్లికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల దూదిమెట్ల సోమలింగం యాదవ్ దూదిమెట్ల బయన్న యాదవ్ వర్రె కొమురయ్య యాదవ కులస్తులు ,మాజీ సర్పంచ్ కోనేటి సుభాషిని నర్సయ్య ,మాజీ ఉప సర్పంచి యాకన్న , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీగల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల సత్యనారాయణ,గ్రామ పెద్దలు తీగల ఐలయ్య,తీగల రామ చంద్రు,జక్కి కొండయ్య,కోనేటి సోమయ్య,తీగల సోమయ్య,తీగల లక్ష్మయ్య,తీగల కొండయ్య, కోనేటి వెంకన్న,తీగల సుదర్శన్, కోనేటి వెంకన్న,తీగల పరిశరాములు,తీగల నాగార్జున, పూజారు లు పోతుగంటి సోమ రాములు సత్తెమ్మ ,వజ్రమ్మ, జవ్వారపు వీరస్వామి, బట్ట సైదులు,బట్ట వేణు,నూకల యాదగిరి బట్ట దుర్గయ్య, గ్రామస్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టార్, ఎస్టీఓ కార్యాలయాలను ఏర్పాటు చేయాలి



**ఆమనగల్లు:** నాగర్ కర్నూల్ ఎంపీ డా. మల్లురవి నీ హైదరాబాదు ఆయన నివాసంలో ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు 42% బిసి రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అదేవిధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో మాడ్గుల్, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల ను రంగారెడ్డి జిల్లాలో కలపడంతో ఈ మూడు మండలాల ప్రజలు ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు మహేశ్వరానికి 60 కిలోమీటర్లు, వెహికల్ రిజిస్ట్రేషన్ కి 50 కిలోమీటర్ల షాద్నగర్కు పోవడం, రావడం చాలా ఇబ్బంది అవుతుందని. కావున ఆమన్ గల్ పట్టణంలో సబ్ రిజిస్ట్రార్, ఎస్ టి ఓ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను తీర్చాలని వినతి పత్రం అందజేశారు. ఎస్ టి ఓ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, రెవెన్యూ మంత్రి పోగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడి ఏర్పాటు చేయిస్తానని ఎంపీ మల్లురవి తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, శ్రీనివాస్ రెడ్డి , కంబాలపల్లి వీరయ్య,విష్ణువర్ధన్ , పట్నం శివరాజు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న గ్రామకంఠం భూములు

**సరికొండ అనంత రామరాజు**




**చింతపల్లి:** చింతపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో గ్రామ కంఠం భూములు కబ్జాకు గురవుతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులు కూడా అక్రమార్కులకు అండగా ఉండడంతో వారు దర్జాగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. ఇలాంటి సంఘటనే తాజాగా చింతపల్లి మండలంలోని బట్టుగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బట్టుగూడెం గ్రామంలో క్రీడా ప్రాంగణానికి కేటాయించిన మూడు ఎకరాల గ్రామ కంఠం భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకున్నారని తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సరికొండ అనంత రామరాజు డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై కొల్లూరి రవిరావు కలెక్టర్ కు పిర్యాదు చేయగా ఏప్రిల్ 10న బట్టుగుడెం గ్రామంలో డీఎల్పిఓ, పంచాయతీ కార్యదర్శి విచారణ చేపట్టి కబ్జా గురైన 3ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించినది అని బోర్డు ఏర్పాటు చేయమని చెప్పగా పంచాయతీ కార్యదర్శి మాత్రం కేవలం 500 గజాలు మాత్రమే ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కబ్జాదారుల్లో అందరూ ప్రభుత్వ ఉద్యోగులే ఉండడంతో అధికారులు వారికి సహకరిస్తున్నారాని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామ కంఠం భూముల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రస్తుతం మూత పడటంతో ఆ స్థలాన్ని కూడా కడిలు నాటి కబ్జా చేస్తున్నారన్నారు. మరల తిరిగి జూన్ 17న తేదీన ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూలై 7వ తేదీన స్థానిక ఎంపీఓ రవి కుమార్ విచారణ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కబ్జాకు గురైన భూమికి గ్రామ ప్రజలకు చెందినట్లతే 10 రోజుల్లో స్థలానికి సంబందించిన పత్రాలను సమర్పించాలని అధికారులు కోరినట్టు తెలిపాడు. ఇట్టి భూమిని గ్రామ ఒయంచయే స్వాదీన పరచుకోని గ్రామ అవసరాలకు ఉపయోగించాలని ఆయన కోరారు.



# ఆర్ట్స్ కళాశాలలో ప్రశాంతంగా ఎస్సీ సెల్ అర్హత పరీక్ష



**హనుమకొండ:** రాష్ట్ర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు కాను ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల ఎంపిక కోసం ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ పరీక్షకు 440 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, ఈ పరీక్ష ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అర్హత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు 10 నెలల పాటు ఉచిత భోజన వసతి తో పాటు సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని షెడ్యూల్ కులాల సెల్ ప్రాంతీయ అధికారి డాక్టర్ జగన్ వివరించారు. పరీక్షలను పరిశీలించిన వారిలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి బి నిర్మల, కళాశాల పరీక్షలను నిర్వహణ అధికారి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**నల్లగొండ:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వైద్యుల సత్యనారాయణ అన్నారు. ఈ దాడికి వెనుకనున్న సూత్రధారులను కూడా అరెస్టు చేసి శిక్షించాలి.తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా వర్ణిస్తున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే దాడి ఘటనకు సూత్రధారులు పాత్రధారులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ దాడి పై సిబిఐ ఎంక్వైరీ చేయించాల న్నారు. బీసీలపై ఈ దాడులు ఇలాగే కొనసాగితే రాబోవు పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# బంగారు మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కాలేరు పూజలు



**హైదరాబాద్:** గోల్నాక డివిజన్ న్యూ తిరుమల నగర్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన బంగారు మైసమ్మ ఆలయం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం జరిగింది.. తెల్లవారుజామున నుండి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు హోమంకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అంబర్పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు జంగం రాజు గౌడ్, విజయ్ గౌడ్ లు కాలేరు ను సత్కరించారు. వచ్చే ఆదివారం జరుగనున్న బోనాల వేడుకల సందర్భంగా ఆ వీధిలో నూతనంగా వేయనున్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సింహారెడ్డి, ఉమేష్ , శ్రీరాములు , మధు , రాము, శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డుల పంపిణీ




**హనుకమకొండ:** నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్స్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ మోహినుద్దీన్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున హనంకొండ హంటర్ రోడ్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర ఆఫీస్ నందు తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సంపేట సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం అనంతరం ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ విన్న విన్నకోట గోవర్ధన్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ జి భాస్కర్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహిళా విభాగం బి కళ్యాణి, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ వరంగల్ వి సంధ్యారాణి, జనరల్ సెక్రెటరీ కె మేగరాజు, జనగామ జిల్లా ప్రెసిడెంట్ ఎం కృష్ణమూర్తి, ములుగు జనరల్ సెక్రెటరీ పి రవి వర్మ, కేసముద్రం ప్రెసిడెంట్ సోమారపు శ్రీరాములు, ఈసీ మెంబర్స్ జన్ను శ్రీనివాస్, జన్ను సరిత, జాయింట్ సెక్రెటరీ జంజీరాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం




**నల్లగొండ:** ప్రముఖ సినీనటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల నల్లగొండ ఎంపీ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు కుందూరు రఘువీర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా రంగానికి అపూర్వ సేవలందించిన ప్రముఖ సినీనటుడు,పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి తీవ్ర దిగ్భ్రాంతి ని కలిగించిందన్నారు. కోట శ్రీనివాసరావు ఇకలేరు అన్న వార్త ఎంతో బాధాకరం.వివిధ భాషలలో 750కి పైగా చిత్రాల్లో నటించి,విలక్షణ నటనా ప్రతిభతో భారత సినీ పరిశ్రమలో తనకే ఓ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారనీ చెప్పారు.నటుడిగా మాత్రమే కాకుండా, ప్రజాసేవా రంగంలోనూ ఆయన చేపట్టిన కృషి ప్రశంసనీయం అన్నారు.కోట శ్రీనివాసరావు మృతి తెలుగు చలనచిత్ర రంగానికి తీరనిలోటనీ,వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను.

# వానలు రావాలని కక్కిరేణిలో వరద పాశం



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో వర్షాలు లేక పత్తి, వరి ఇతర పంటలు వేసుకోలేక, వానలు రాక, వ్యవసాయం చేసుకోలేక వరుణదేవుని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఆదివారం రోజు గ్రామంలోని మహిళలు శివాలయంలోని నంది విగ్రహానికి నీళ్లు పోసి, అనంతరం గంగాదేవి గుడి వద్ద ప్రత్యేకమైన పూజలు, బోనం పెట్టి, తీపి వంటలు చేసి బండమీద వరద పాశం పోసి పిల్లలచే నాకించారు. ఇలా చేస్తే వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురుస్తాయని నమ్మకం. అనంతరం మహిళలు చుట్టు కాముడు వేస్తూ వరుణ దేవుడు, గంగమ్మ తల్లి పాటలు పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం




**బొమ్మలట్టపల్లి:** అనంత పురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం బొమ్మలట్టపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం వారి ఆరోగ్యం కోసం అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ అసోసియేషన్ మరియు విజయాస్ ఎస్ వి హాస్పిటల్ మరియు బాషా ఖతీబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో డా.గౌతమ్, డా.రేష్మా ఖతీబ్, డా.వలీ (బొమ్మలట్టపల్లి) మరియు విజయాస్ ఎస్.వి హాస్పిటల్కు చెందిన ఇతర వైద్య సిబ్బంది నాగార్జున అభిమానులు శ్రీరాములు, రమేష్, అస్లాం, రాజ్‌బాబు, నరసింహ, రామంజి మరియు ఇతరులు ముఖ్య పాత్ర పోషించారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు




**మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పాల్వాయి సౌజన్య జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి .ఈ సందర్భంగా అంతేకాకుండా ఆశాభవన్ చిల్డ్రన్ హెూమ్ లో చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆశాభవన్లో ఇంటర్ పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం వేరే ప్రాంతానికి వెళ్తున్న విద్యార్థి పాల బిందెల కార్తీక్, కి కాలేజ్ బుక్స్ మరియు ఫీజు కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో పిల్లలను ఉద్దేశించి డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ మీరందరూ మంచిగా ఉన్నత విద్యను అభ్యసించి చదువులో ముందుగా రాణించాలని, అప్పుడే మనం విద్య ద్వారానే అనుకున్న లక్ష్యానికి చేరుతామని , పిల్లలు, ముఖ్యంగా శుభ్రత , సూత్రాలు ఎల్లప్పుడూ పాటించాలని పిల్లలకు తెలియజేసి ఈ సందర్భంగా ఆశాభవన్ బాధ్యులు డాక్టర్ పాల్వాయి సౌజన్యకి మరియు లయన్స్ క్లబ్ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో లయన్ లయన్స్ క్లబ్ మేంబర్లు పరకాల శ్రీనివాస్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, ఏకాంబరం, కాశీనాథ్, శ్రీమతి లావణ్య,ఆశ భవన్ విద్యార్థులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ఇంద్రపాలనగరంలో కప్ప-కాముడు ఆట



**రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామంలో వర్షాలు పడటం లేదని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శివగల్ల ముత్యాలు ఆధ్వర్యంలో ఆదివారం రోజు తమ గ్రామం లో వానలు పడక పంటలు నష్టం వాటిల్లుతుం దని మహిళలు వరుణ దేవునికి కప్ప-కాముడు వేసి వర్షాలు సకాలంలో పడి ప్రజలు పాడి-పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు నీళు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పై అవగాహన కల్పించాలి

**టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్**



**బషీర్ బాగ్:** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కే.ఆర్ రాజ్ కుమార్ అన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు.150 వారలు అయిన సందర్భంగా పోచమ్మ బస్తీలో కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరి, నవీన్, అత్తాపి గౌడ్, యాదయ్య, సంజీవ, జబ్బర్, శ్రీహరి గౌడ్, బాలాజీ, రాజు, బాబులూ, శంకర్, ప్రవీణ్, యాకూబ్, రవి, కృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా మైసమ్మ బోనాల పండుగ




**పరిగి:** మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం మైసమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బోనాలు వాడ వాడ తిరుగుతూ మైసమ్మ దేవాల యానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ, నాయకులు చిన్న నరసింహులు, ఘనేముని శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రీశైలం,యాదయ్య, మహిళలు,చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తాగుతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు



**ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లోని అంబేద్కర్ నగర్ లో ఒక ఇంటిలో కొంతమంది గంజాయి తాగుతున్నారని సమాచారం రావడంతో ఐదుగురు వ్యక్తులైన అడ్డగోని అరవింద్ దశరథ సుంకర బోయిన ఉదయ్ కిరణ్ పడగళ్ల కార్తీక్ కొండూరు శివ వినోద్ వ్యక్తుల ను అదుపులోకి తీసుకొని 460 గ్రాములు గంజాయి రెండు సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచారు.

# మైసిగండి మైసమ్మ దర్శనం చేసుకున్న సోమ వీర్రాజు



**కడ్తాల్:** కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవస్థానంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,బిజెపి పార్టీ ఎమ్మెల్సీ సోమ వీర రాజు కి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి కి మైసమ్మ ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం సోమ వీర రాజు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు మైసిగండి మైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖశాంతులతో మెలగాలని ఆషాడమాసంలో అమ్మవారిని దర్శించుకోవడం తమ అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కండెహరిప్రసాద్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ, బీజేవైఎం కోకన్వీనర్ రవి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# కోట శ్రీనివాస్ రావు మరణం తీరని లోటు



**తొర్రూరు:** ప్రముఖ సినీ నటులు, పద్మశ్రీ కోట శ్రీనివాసరావు మృతి సినీ పరిశ్రమ కు తీరని లోటు అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి మహబూబాద్ జిల్లా అధ్య క్షులు ఇమ్మడి రాంబాబు లు అన్నారు వారి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసారు నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు తెలుగు ప్రేక్షకుల గుండెల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తన విలక్షణ నటనతో ఎన్నో పాత్రలకు జీవం పోశారని ఆయన మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటు.అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు . కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్న అనీ సతీష్ రెడ్డి రాంబాబు లు అన్నారు.ద

# నేడు విద్యుత్ కు అంతరాయం

**ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ అంకుశాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని సోమవారం విద్యుత్ మరమ్మత్తుల కారణంగా 10 నుండి ఒంటిగంట వరకు ఎదులాబాద్ చందుపట్ల గూడ పోతరాజుగూడ కొత్తగూడ మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అగ్రికల్చర్ ఎదులాబాద్ చందుపట్ల గూడ పోతురాజు గూడ కొత్తగూడ లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ యశ్వంత్ కుమార్ తెలియజేశారు..

# ఈనెల 16న దివ్యాంగుల మహాసభ

**ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేత..**

**సిద్దిపేట:** ఈనెల 16వ తేదీన జిల్లా కేంద్రంలోని మెట్రో గార్డెన్‌లో నిర్వహించే దివ్యాంగుల మహాసభను విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్, టీజీడీజేఏసీ గౌరవ అధ్యక్షుడు దండు శంకర్ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పింఛన్ 6016, వితంతువుల పింఛన్ 4016, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లతో పాటు 26డిమాండ్లను అమలు చేయాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా వీహెచ్‌పీఎస్ వ్యవస్థాపకుడు, వికలాంగుల ఆత్మబంధువు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సిద్దిపేటలోని మహాసభకు ముఖ్య అతిథిగా



హాజరవుతారని తెలిపారు. కావున దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేత..రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలనే మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు 26డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. తమ ఉద్యమానికి సహకరించాలని కోరారు. ప్రభుత్వంపై పోరాటానికి తమతో కలిసి రావాలని కోరగా హరీశ్‌రావు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో టీజీడీజేఏసీ జిల్లా అధ్యక్షుడు చిట్టెల సంపత్, బి.శ్రీశైలం, జిల్లా గౌరవ సలహాదారులు పిల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి పిడిశెట్టి నారాయణ, కార్యదర్శి, జింక యాదగిరి, మేడోజు శ్రీనివాస్, గూడూరు బాబు, గొట్టిపర్తి సురేశ్, చందనగిరి రాజు, కార్యవర్గ సభ్యులు ముక్కపల్లి కనకరాజు, గంధమల్ల జగన్, బిట్ల బాబు, రమణ, కండ్లకోయ శేఖర్, మండల రాజు, దండు నరేశ్, ఆసర్ల రమేశ్, కొమిరె రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ ను పూర్తిగా నిషేధించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్**

**హైదరాబాద్:** బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటిలు,ఇన్ఫ్లియేన్సర్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హైద్రాబాద్ ముషీరాబాద్ లో జిల్లా స్థాయి శిక్షణ తరగుతులను ప్రారంభించిన డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలబ్రిటీలు, ఇన్ఫ్లుయెన్సర్స్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో యువత బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకొని అందులో డబ్బులు పోగొట్టుకొని అప్పులు చేసి మానసికంగా కుంగిపోయి అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్ లో మొదట లాభాలను చూయించి తర్వాత మొత్తం డబ్బులను కాజేస్తున్నాయని దీంతో అప్పులు చేసి మరి ఆన్లైన్ లో బెట్టింగ్స్ పెట్టి మోసపోతున్నారని ప్రాణాలను బలి తీసుకుంటున్నారని అన్నారు.కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, బెట్టింగ్ యాప్స్ లో డబ్బుల కోసం దూరాలవాట్లకు పాల్పడి కన్నా తల్లితండ్రులపైనే దాడులు చేస్తున్నారని ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బెట్టింగ్ యాప్స్ ను పూర్తిగా నిషేదించాలన్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న వారిలో ఎంతటివారున్నా వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



ఈ శిక్షణ తరగుతుల్లో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్, రాజయ్య, రవి, పావని, భానుకిరణ్ నాయకులు శ్రీను,కార్తీక్,జావీద్ సతీష్,జగదీష్, విజయలక్ష్మి, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువులకు ముందుండి చదివిస్తా: ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు కళ్యాణదుర్గం రూరల్ మండలం తూర్పు కోడిపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చౌడప్పను పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఎస్సీ కాలనీలోనే దయాలసిస్ వ్యాధితో మృతి



చెందిన వెట్టి మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఇటీవలే మృతి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి వారి కుమార్తె వర్షకు ఉచితంగా నర్సింగ్ విద్య అందించేందుకు అనిత కరెస్పాండంట్ అఫ్ కేపీకే అండ్ అద్వైత కాలేజ్ అఫ్ నర్సింగ్ అనంతపురంకళాశాల యాజమాన్యంతో మాట్లాడారు.. మరొక అమ్మాయి ఎస్ వనితకు పీవీవీకేకే కళాశాల హాస్టల్ కోసం 25 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారిరువురికి బట్టలు అన్ని ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.. అలాగే తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో అనాథలుగా మారిన అభి, రేవంత్ లను కళ్యాణదుర్గంలో పాఠశాలతో పాటు హాస్టల్ వసతి ఏర్పాటు చేయించారు.. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇంటింటికి తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు పింఛన్లు మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు.. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు.. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రామన్నపేట:** బీసీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని రామన్నపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, బి.ఆర్.ఎస్ నాయకులు కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పేరుతో మాయ మాటలు చెబుతూ మభ్యపెడుతున్నాడని, ఆయనకు బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీలకు 42 శాతం బిల్లు ఆమోదం తెలిపి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి రాష్ట్రపతి చేత ఆమోదింప చేయాలని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం ఆడంబరాలకు పోయి కులగణన పేరుతో బీసీలను మోసం చేసినారని వాస్తవానికి కేంద్రం 2027 వరకు జనగణన కులగణన దేశవ్యాప్తంగా మేమే చేస్తాం, మేము ఇచ్చింది మాత్రమే నిజమైన బీసీ రిజర్వేషన్ అని బల్లగుద్ది చెప్తుందని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన తప్పు అని వాదిస్తుందని, నాడు జయలలిత తమిళనాడు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో నాడు ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి తమిళనాడులో 60 శాతం రిజర్వేషన్స్ ఏర్పాటు చేసుకున్న చరిత్ర ఆమెదని, పార్లమెంటులో బిల్లు ఆమోదం పెట్టి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాష్ట్రపతి ఉత్తర్వులు తీసుకొచ్చిన చరిత్ర వారిదని, నాడు కెసిఆర్ రాష్ట్రంలో 23 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 34 శాతం చేసి గవర్నర్ చేత ఆమోదించి కేంద్రం వరకు పంపితే కోర్టులో కొట్టివేయడం జరిగినదని, రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులను ఒప్పించి 23% రిజర్వేషన్తో ముందుకు వెళ్లడం జరిగినది కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మభ్యపెట్టే ఉద్దేశంతో 42 శాతం రిజర్వేషన్ ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ చేత ఆమోదించి, కేంద్రం వరకు తీసుకువెళ్తే వారు మీ కులగణనే తప్పు అని అంటున్నారని, రానున్న రోజుల్లో కోర్టులు ఇలాంటి అంశాన్ని కొట్టివేస్తాయని, పక్కన ఉన్న మహారాష్ట్రలో 50 శాతానికి రిజర్వేషన్స్ మించినాయని కోర్టు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మొట్టికాయలు వేస్తే రిజర్వేషన్స్ అమలు కాక నేటికీ అక్కడ స్థానిక సంస్థ ఎన్నికలు జరగడం లేదని, అక్కడ పూర్తిగా గ్రామీణ పరిపాలన కుంటుపడినదని, బీహార్లో ఇదే విధంగా 50% పైగా రిజర్వేషన్స్ ఏర్పాటు చేసి కేంద్రం వరకు పంపిస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టులు మొట్టికాయలు వేసి వారి యొక్క ఆర్డినెన్సు రద్దు చేయడం జరిగినదని, ఇన్ని తెలిసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను మోసం చేయడానికి మాత్రమే ఆయన సీటును కాపాడుకోవడం కోసం మాత్రమే పోరాటం చేస్తున్నాడని, ఇది కుర్చీ పోరాటం కానీ బీసీల కోసం పోరాటం కాదని, తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ బిల్లు ఆమోదం తెలిపి రాష్ట్రపతి చేత గెజిట్ విడుదల



చేయించాలని డిమాండ్ చేసినారు. లేదంటే రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా ఉన్న బీసీల తరఫున ఉద్యమం చేసి గ్రామాల్లో కుంటుపడిపోయిన ప్రజా పాలనను అస్తవ్యస్తమైన పాలనను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని హెచ్చరించారు.

# గాంధీజీ బాటలో నడుద్దాం.. దేశానికి ఆదర్శంగా నిలుద్దాం

**ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్**

**మహబూబాబాద్:** గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్‌లో నిర్వహించబడిన మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు – స్వదేశీ మేళ కార్యక్రమంలో గాంధీ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా"భూక్యా మురళి నాయక్ ,ఎంపీ బలరాం నాయక్ ,మహబూబాబాద్. డిసిసి అధ్యక్షులు జెన్నరెడ్డి భారత్ చందర్ రెడ్డి ,గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో గాంధీయ విధానాలపై చర్చిస్తూ స్వదేశీ ఆవశ్యకత, గ్రామీణ ఆత్మనిర్భరతపై గొప్ప అవగాహన కల్పించడమే లక్ష్యంగా వివిధ ప్రతినిధులు తమ అభిప్రాయాలు వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా గాంధీ భవన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశమందిరం లో ముఖ్యఅతిథిగా



పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మాట్లాడుతూ– "మహాత్మా గాంధీ చూపిన సన్మార్గంలో ఇప్పటికీ సమకాలీనతను కలిగి ఉంది.అంతేకాకుండా గాంధీజీ తన స్వయంగా తను నేచిన వస్త్రాలనే తను ధరించేవాడు అని గాంధీ జ్ఞాపకాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా తెలియజేశారు...అనంతరం ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు గాంధీయు లు,విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

# బోనాల మహోత్సవంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



**మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం అమీర్ పేట్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా బీరప్ప అక్క మహంకాళి, పోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ యాదయ్య, శివ గంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,ఒగ్గు శంకర్, శ్రీకాంత్, శ్రీను, బాలయ్య, ప్రసాద్, యాదగిరి ,జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

### అధ్యక్షులు బద్దుల వేణుగోపాల్ యాదవ్



**ఎల్బీనగర్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం అని గడ్డి అన్నారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బద్దుల వేణుగోపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం దిల్సుఖ్నగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం తీర్మానంచేయడం గొప్ప విషయం అన్నారు.ఇందుకు సంబంధించి ఆర్డినెన్స్ను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న మంచి నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ బద్దుల వెంకటేష్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ యం.సునిల్ బాబు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ , శశిధర్ రెడ్డి, చైతన్యపురి డివిజన్ మాజి అధ్యక్షులు శ్రీనివాస్ , విజయ్ , కృష్ణారెడ్డి , శాంతి , కోదండ రామాలయం ధర్మకర్త, శ్రీను , సాయి తదితరులు పాల్గొన్నారు.

# నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఆర్కల కాశినాథ్ రెడ్డి



**మీర్ పేట్ :** నవయుగ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గా ఆర్కల కాశి నాథ్ రెడ్డి నియామకం అయ్యారు. ఆదివారం జిల్లెలగూడ నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో పోరెడ్డి భాస్కర్ రెడ్డి,బొక్క రాజేందర్ రెడ్డి, జిల్లెల దామోదర్ రెడ్డి,ఆర్కల కామేష్ రెడ్డి, సప్పిడి జంగా రెడ్డి , జెనిగె జంగయ్య యాదవ్,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దల కృష్ణ ,పోరెడ్డి సుధాకర్ రెడ్డి,సిద్దల మహేష్,పోరెడ్డి సురేందర్ రెడ్డి,పోరెడ్డి జంగా రెడ్డి,సప్పిడి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# అమ్మవారి ఘటాల ఊరేగింపు



**షాలిబండ:** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం 3గం.ల సమయంలో శాలిబండ కాశీ విశ్వనాథ దేవాలయం నుండి 22 ఆలయాల అమ్మవారి సామూహిక ఘటాల ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా ప్రారంభమైంది . భాగ్యనగర్ శ్రీ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు కమిటీ అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్ ఏర్పాటు చేసిన వేదిక పైనుంచి ఇన్ ఛార్జ్ పొన్నం ప్రభాకర్. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, గౌలిపుర కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి %c%ఆలే భాస్కర్, బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ రాధిక బండారి, ఘటా లకు స్వాగతం పలికారు. ఈ ఘటాల ఊరేగింపులో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహారా నేతృత్వంలో అడిషనల్ డిసిపి ఎంఎమజీద్ , చత్రినాక ఏసీపీ చంద్రశేఖర్, మొగల్పుర సీఐ శీను, ఛత్రినాక సీఐ నాగేంద్ర ప్రసాద్ వర్మ, శాలిబండ ఇన్స్పెక్టర్ ల తో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు.

# వాహనదారులాలు మద్యం తాగి నడిపితే జైలుకే...!



**చింతపల్లి:** చింతపల్లి మండలంలోని మాల్ (గొడకొండ్ల) వాటర్ ప్లాంట్ వద్ద చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి విస్తృత తనిఖీలు నిర్వహించారు. పలువురు వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరిగి వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఈ క్రమంలో ప్రమాదాల నియంత్రణకు పోలీస్ శాఖ డ్రంకెన్ డ్రైవ్ చేపట్టింది. బ్రీత్ ఎనలైజర్తో ఆల్కహాల్ పరీక్ష చేసి మద్యం తాగిన వారిపై కేసులు నమోదుచేసి జైలుశిక్ష పడేలా చేస్తామన్నారు. వాహనాల తనిఖీల్లో 11 మంది వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తాగి వాహనాలు నడిపిన తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు అప్పగించిన మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# అంగరంగ వైభవంగా మహంకాళి బోనాలు



**గుండాల:** వస్తాకొండూర్ గ్రామంలో మహంకాళి అమ్మవారి జాతర మహోత్సవం బీఆర్ఎస్ మండల నాయకులు శ్యామల శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా డబ్బు చప్పుల బోనాల ఆటపాటలు పోతరాజుల విన్యాసాలతో అంగరంగ వైభవంగా అమ్మవారికి మొక్కులు చెల్లించారు ఈసందర్భంగా శ్యామల శ్రీశైలం మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో ఐదు సంవత్సరాల నుండి గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయానికి అన్ని విధాల సాయ సహకారం అందిస్తున్నామని గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పండి గ్రామ ప్రజలు అభివృద్ధి దిశలో సాగిపోవాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అన్నారు ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాలబిందెల లక్ష్మయ్య సురారపు మొగులయ్య చెట్టిపల్లి దర్గు యాదగిరి బట్టమేకల ఇంద్రపాల్ యాదవ్ చుక్కల నరేందర్ లింగాల అనిల్ గౌడ్ దొడ్డి నాగరాజు సింగారం నాగరాజు బట్టమేకల రాజమల్లు యాదవ్ నసుబోతు మహేష్ యాదవ్ ఎస్ కే బాబా వివిధ సంఘాల నాయకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిగాచీ పరిశ్రమను పరిశీలించిన తెలంగాణ పౌర సమాజం సభ్యులు




**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా అధికార వ్యవస్థ, రాజకీయ వ్యవస్థలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తెలుగు రాష్ట్రాల్లో వరుసగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని సీనియర్ సైంటిస్ట్ కలపాల బాబూరావు అన్నారు. ప్రమాదాల నివారణ కోసం వేసే కమిటీలో నాలెడ్జ్ లేని సీనియర్ ఐఏఎస్ అధికారులకు అప్పగిస్తున్నారన్నారు.సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచీ పరిశ్రమను తెలంగాణ పౌర సమాజం నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు పరిశీలించారు. తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, మానవ హక్కుల వేదిక, పీఓడబ్ల్యూ, హెచ్ఆర్ సంస్థ, సైంటిస్ట్ వార్ పీపుల్ సంస్థలతో కలిసి పౌర సమాజం నిజ నిర్ధారణ కమిటీ గా ఏర్పడి సిగాచి పరిశ్రమను పరిశీలించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ బాబూరావు మాట్లాడుతూ సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదం రసాయనాలకు సంబంధించినది కాదని, దూళి పేలుడుకు సంబంధించినదన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన పుడు కమిటీల పేరుతో సీనియర్ ఐఏఎస్ లను నియమిస్తారు మంచి అడ్మినిస్ట్రేటివ్ కావొచ్చు కానీ ఇలాంటి వాటిపై వారికి నాలెడ్జ్ ఉండదన్నారు. సిగాచి పరిశ్రమలో ప్రమాదాలు జరగకుండా ముందుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవలనే వాటిపై అధికార వ్యవస్థకు ఎలాంటి అవగాహన లేదన్నారు. నియమనిబంధనలను పకడ్బందీగా అమలు చేసే చట్టాలను రూపొందించాలన్నారు.

# ఘనంగా మైసమ్మ బోనాల పండుగ



**పరిగి:** మండల పరిధిలోని గడిసింగాపూర్ గ్రామంలో ఆదివారం మైసమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో బోనాలు వాడ వాడ తిరుగుతూ మైసమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట్ రాములు, అశోక్ రెడ్డి, మాణిక్యం, పెంటారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, వేణు, జనార్ధన్, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రెడీ టూ సర్వ్, సమతా ఫౌండేషన్ అధికార డైరీ విడుదల



**హైదరాబాద్ :** గ్లోబల్ వైశ్య బిజినెస్ లీగ్ మూడవ అవార్డ్స్ ఫంక్షన్ లో , రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, సమతా ఫౌండేషన్ డైరీ నీ అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ అతిథిగా హాజరైన లస్సి స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ శివ దైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: "సేవా సంస్థలు సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్తున్న తీరు ప్రశంసనీయమైంది. ఇటువంటి ప్రచురణలు యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. ఈ వేదికలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ మరియు సమతా ఫౌండేషన్ ప్రతినిధులు, సమాజ సేవకులు మరియు బిజినెస్ కమ్యూనిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల విశేషాలను అందరికీ చేరేలా చేయాలన్న లక్ష్యంతో ఈ డైరీను రూపొందించారు.సంస్థల సేవా కార్యక్రమాలు, లక్ష్యాలు మరియు భవిష్యత్ ప్రణాళికలు ఇందులో పొందుపరిచారు. ఇది ఒక చారిత్రక దస్తావేజుగా నిలుస్తుందని నిర్వాహకులు శివ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మారుతున్న రాజేంద్రనగర్

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**రాజేంద్రనగర్:** బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా రాజేంద్రనగర్ మారుతుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పాలనతో, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పాలనతో విసుగుచెంది జాతీయ పార్టీ నాయకులు కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతున్నారని అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధి మైలార్దేవపల్లి డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ గారి ఆధ్వర్యంలో డివిజన్ నుంచి 200 మంది బిజెపి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన వారికి బి ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలనారంగా అన్ని విధాలుగా పూర్తిగా విఫలమైందని తెలంగాణ భవిష్యత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల్లోనే ఉందని విశ్వసిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ అనుక్షణం అండగా ఉంటున్న కార్తీక్ రెడ్డి నాయకత్వాన్ని చూసి బి ఆర్ ఎస్ లో చేరుతున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాము యాదవ్ యూత్ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్, గుప్తా ఎల్ల కాడి సూర్యం, గుమ్మడి కుమార్, జి రాజు, ఈశ్వర్, వెంకటేష్, జగదీష్, భగవాన్ దాస్, జగన్, సూపర్ శీను, అశోక్ కుమార్, సందీప్, సునీల్, అరుణ రెడ్డి, సరిత పార్టీలో చేరిన వారిలో (వడ్డెర బస్తీ) ఆదర్శనగర్ రాములు, శ్రీశైలం, రాములు, నిరంజన్, మల్లేష్, తో పాటు వారి అనుచరుల బృందం పద్మశాలి పురానికి చెందిన కిరణ్, లక్ష్మణ్, క్రాంతి,అనుచరుల బృందంస్థానిక మహిళ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రవర్తించాలి



**కేసముద్రం:** ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రవర్తించాలి తప్ప ఇలాంటి సంఘటనలను జరపడం దురదృష్టకరం. జాగృతి అధ్యక్షురాలు అయిన కల్వకుంట్ల కవిత బీసీల పట్ల చూపే కపట ప్రేమను తీవ్రంగా ఖండిస్తున్నాం. బీసీల మీద ,బీసీ సమస్యల మీద ఎవరైనా ఉద్యమాలు ,చేయవచ్చు స్పందించవచ్చు. అది ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుని హక్కుగా భావిస్తున్నాం. కానీ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ లో భాగస్వామి అయిన జాగృతి కవిత గారు బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో 33 శాతాన్ని 23 శాతానికి తగ్గించిన సందర్భంలో మరి జాగృతి ఎక్కడున్నట్లు , టిఆర్ఎస్ మొదటి ఐదు సంవత్సరాల పరిపాలనలో మహిళలకు కనీసం క్యాబినెట్ లో తీసుకోకుండా పరిపాలించిన సందర్భంలో కవిత గారు ఎందుకు ఉద్యమం చేయలేదు, టిఆర్ఎస్ లో ఎమ్మెల్యే ఎంపీ స్థానాల్లో బీసీలకు సీట్లియన్ సందర్భంలో కవిత గారు ఇప్పుడు చేసిన విధంగా అప్పుడు చేసినట్లయితే కవిత గారిని అనుమానించిన అవసరం ఉండకపోయేది .ఇవాళ ఢిల్లీ లేవల్ లో కవిత గారు లిక్కర్ దందాలో జైలుకు వెళ్ళొచ్చి తెలంగాణ రాష్ట్ర పరువును తెలంగాణ ఆడబిడ్డగా ప్రతిష్టను దిగజార్చారు. కవిత గారు ఇలా చేయడం దురదృష్టకరం .ఇవాళ కవిత గారు బీసీల పట్ల చేసే ఉద్యమం మేకల గుంపులకు తోడేలు కాపలాగా ఉన్నట్లుగా భావిస్తున్నాం. బీసీ జాక్ నాయకులు ,బిసి ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా నాయకులు అయిన కొలిపాక వెంకన్న, పద్మశాలి జిల్లా జనరల్ సెక్రెటరీ సామల నరసయ్య , మామిడాల శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాన్ బీహెచ్ఈఎల్ మెట్రో యజమానులకు సమాన హక్కులు కల్పించాలి




**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలం బిహెచ్ఎల్ మెట్రో కాలనీలో నాన్ బిహెచ్ఎల్ మెట్రో హౌస్ ఓనర్లకు సమాన హక్కులు కల్పించాలని బిహెచ్ఎల్ కాలనీలో ఆదివారం ఉదయం ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నాన్ బీహెచ్ఈఎల్ కాలనీవాసులకు బిహెచ్ఎల్ మెట్రో సొసైటీ లో ఓటు హక్కు కల్పించాలని మౌలిక వసతులను సమకూర్చాలని గత కొంత కాలంగా పటేల్ గూడా గ్రామపంచాయతీ ఉన్నప్పటినుండి విన్నవించుకున్న బిహెచ్ఎల్ మెట్రో సొసైటీ కాలనీవాసులు పట్టించుకోవడంలేదని కాలనీకి సరిపడే నీళ్లు కూడా చెల్లిస్తున్నామని సొసైటీలో నాన్ బిహెచ్ఎల్ మెట్రో కాలనీ వాసులకు భాగస్వామ్యం చేసుకోవాలని, ఓటు హక్కును కల్పించాలని కాలనీవాసులు విన్నవించుకున్నారు. దయచేసి నాన్ బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీ వాసులను గుర్తించి తగిన న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక ప్రజాప్రతినిధులకు పత్రికా సమావేశంలో గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, తలారి అశోక్, శ్యామలనాన్ బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీవాసులు పాల్గొన్నారు.

# డోపింగ్ కేసు, తాతయ్య మరణం.

## ఏడాదంతా గడ్డు రోజుల్ని దాటి ఛాంపియన్‌గా



**పోలాండ్:** బ్యూటీ ఇగా స్వియాటెక్ గోడకు కొట్టిన బంతిలా తిరిగొచ్చింది. ఏడాదంతా కష్టాల కడలి, గడ్డు రోజులు వెంటాడినా.. సంకల్ప బలంతో రాకెట్ అందుకుంది. వింబుల్డన్‌లో అద్భుతంగా రాణించి మహిళల సింగిల్స్ విజేతగా అవతరించింది స్వియాటెక్. తద్వారా చీకటి తర్వాత వెలుగుదారి ఉంటుందనడానికి తానే ఉదాహరణ అని చాటిందీ చాంపియన్. శనివారం జరిగిన ఏకపక్ష పోరులో అమెరికాకు చెందిన అమందా అమ్నీసిమోవాను చిత్తుగా ఓడించి తొలిసారి టైటిల్‌ను ముద్దాడిందీ టాప్ సీడ్. వింబుల్డన్ విజేతగా నిలిచిన స్వియాటెక్ ఒక్క ఏడాదిలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. 2024లో డోపింగ్ టెస్టులో పట్టబడిన ఆమె అదృష్టవశాత్తూ నిషేధం నుంచి తప్పించుకుంది. జెట్ ల్యాగ్, నిద్రలేమి నుంచి బయట పడేందుకు తీసుకున్న మందుల కారణంగానే తన శాంపిల్ పాజిటివ్ వచ్చిందని అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్యకు వివరణ ఇచ్చింది. అలా బతికిపోయిన స్వియాటెక్ ఆటపై దృష్టిసారించింది. అంతలోనే వాళ్ల తాత మరణించాడు. ఆ బాధ నుంచి తేరుకునేలోపు ర్యాంక్సింగ్స్‌లో వెనకబడింది టెన్నిస్ స్టార్. పైగా ఏడాదిలో ఒక్క ట్రోఫీ కూడా గెలవలేకపోయింది. అయినా సరే నిరుత్సాహపడలేదు అందుకే.. వింబుల్డన్ ట్రోఫీ అందుకున్నాక ఈ ప్రయాణం చాలా కష్టంగా సాగింది. తొలిసారి ఇక్కడ టైటిల్ అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని స్వియాటెక్ తెలిపింది. ఫైనల్లో పోలాండ్ భామ ధాటికి అమందా చేతులెత్తేసింది. వరుసగా రెండు సెట్లలో ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయింది. 57 నిమిషాల పాటు సాగిన పోరులోప్రత్యర్థి ఏమాత్రం అవకాశం ఇవ్వని స్వియాటెక్ 6-0, 6-0తో జయకేతనం ఎగురవేసి తమ దేశం తరపున వింబుల్డన్ సాధించిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. మొత్తంగా ఆరో గ్రాండ్‌స్లామ్ ట్రోఫీతో మెరిసిన స్వియాటెక్ విక్టరీ తర్వాత కోర్టులో గెంతులు వేస్తూ సంబురాలు చేసుకుంది.

# ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఇంగ్లండ్‌దే గెలుపు

## తెలుగమ్మాయికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్




ఇంగ్లండ్ గడ్డపై తొలి టీ20 సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత మహిళల జట్టు చివరి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఓపెనర్ షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో పోరాడినా మిడిలార్డర్ వైఫల్యంతో భారీ స్కోర్ చేయలేకపోయింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5 వికెట్ల తేడాతో ఓదార్పు విజయం సాధించింది. ఇప్పటికే మూడింటా గెలిచిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఐదు టీ20ల సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. ఆద్యంతం గొప్పగా రాణించి 10 వికెట్లు తీసిన తెలుగమ్మాయి శ్రీ చరణికి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది.నామమాత్రమైన ఐదో టీ20లో భారత మహిళల జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఓపెనర్ స్మృతి మంధాన(8) విఫలమైనా.. షఫాలీ వర్మ(75) అర్ధ శతకంతో మెరుపు ఆరంభం ఇచ్చింది. ఆమె జోరుతో భారీ స్కోర్ అందుకోవడం ఖాయమనిపించింది. కానీ, చార్లీ డీన్ టాపార్డర్‌ను కూల్చి పరుగుల వేగాన్ని అడ్డుకుంది. జెమీమా రోడ్రిగ్స్(1), కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15), హర్లీన్ డియోల్(4) స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగగా.. రీచా ఘోష్(24), రాధా యాదవ్(14 )ల పోరాటంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది టీమిండియా

# లంచ్‌లోపే నాలుగు వికెట్లు డౌన్



లార్డ్స్ మైదానంలో భారత జట్టు పట్టుబిగించే దిశగా సాగుతోంది. పేసర్ల విజృంభణతో రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ నడ్డవిరిచింది టీమిండియా. మహ్మద్ సిరాజ్ (2-10) తొలి రెండు వికెట్లతో జోష్ నింపగా.. ఆ తర్వాత నితీశ్ కుమార్ రెడ్డి (1-20), ఆకాశ్ దీప్(1-23)లు కీలక బ్యాటర్లను ఔట్ చేసి ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టారు. రిస్కీ షాట్లు ఆడుతూ పైచేయి సాధించాలనుకున్న హ్యారీ బ్రూక్(23)ను బౌల్డ్ చేసిన ఆకాశ్ ఇంగ్లండ్‌ను ఆత్మరక్షణలో పడేశాడు. లంచ్ టైమ్‌కు జో రూట్ (17 నాటౌట్), బెన్ స్టోక్స్ (2 నాటౌట్)లు అజేయంగా నిలవగా 4 వికెట్ల నష్టానికి 98 రన్స్ చేసిన స్టోక్స్ సేన 98 ఆధిక్యంలో ఉంది.లార్డ్స్‌లో నాలుగో రోజు తొలి సెషన్‌లో భారత బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టించారు. దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన బజ్ బాల్ ఆడలేక అవస్థలు పడ్డారు. పేసర్ సిరాజ్ ఆదిలోనే రెండు వికెట్లు పడగొట్టి ఆతిథ్య జట్టుకు షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ బెన్ డకెట్(12)ను ఔట్ చేసిన అతడు.. ఆ తర్వాత ఓలీ పోప్(4)ను ఎల్బీగా వెనక్కి పంపాడు. డీఎస్పీ ధాటికి 42 పరుగుల వద్ద స్టోక్స్ సేన రెండో వికెట్ కోల్పోయింది.దాంతో ఇంగ్లీష్ ఆటగాళ్లు తమదైన కష్టాల్లో పడిన జట్టును ఆదుకోవాలనుకున్న జాక్ క్రాలే (22)ను నితీశ్ రెడ్డి బోల్తా కొట్టించాడు.ఆ తర్వాత బజ్ బాల్ తరహా ఆటతో ఒత్తిడి పెంచాలనుకున్న హ్యారీ బ్రూక్ (23)ను ఆకాశ్ దీప్ బౌల్డ్ చేసి నాలుగో వికెట్ అందించాడు. చూస్తుండగానే కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో జట్టను గట్టెక్కిచే బాధ్యతను జో రూట్(4), బెన్ స్టోక్స్(2 )లు భుజాన వేసుకున్నారు. వీళ్లిద్దరూ లంచ్ టైమ్‌కు ఐదో వికెట్‌కు రన్స్ జోడించారు. భోజన విరామం తర్వాత ఈ ద్వయాన్ని, జేమీ స్మిత్‌ను త్వరగా ఔట్ చేస్తే ఐదు టెస్టుల సిరీస్‌లో గిల్ సేన ముందంజ వేసే అవకాశముంది.

# ట్రెండింగ్ పేజీని మూసివేయనున్న యూట్యూబ్.




ఎ ప్రముఖ వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ ట్రెండింగ్ పేజీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ట్రెండింగ్ పేజీని 2015లో ప్రారంభించగా.. వైరల్ వీడియోలు, బ్రేకింగ్ న్యూస్, టాప్ మ్యూజిక్ రిలీజ్‌లను హైలైట్ చేసేందుకు అవకాశం ఉండేది. దాదాపు దశాబ్దకాలం పాటు యూజర్లకు ట్రెండింగ్ కంటెంట్‌ను అందించిన ఈ ఫీచర్‌ను ఈ ఏడాది జులై 21 నుంచి వీడ్కోలు పలుకనున్నది. వినియోగదారుల వ్యూయింగ్ హ్యాబిట్స్‌లో వచ్చిన మార్పులతో పాటు ప్లాట్‌ఫామ్ అభివృద్ధికి అనుగుణంగా మూసివేయాలని నిర్ణయించినట్లు యూట్యూబ్ పేర్కొంది. యూట్యూబ్ ట్రెండింగ్ పేజీ గతంలో యూజర్లకు ప్లాట్‌ఫామ్‌లో పాపులర్ కంటెంట్‌ను తెలుసుకునేందుకు ఓ మెయిన్ డెస్టినేషన్‌గా ఉన్నది. ఈ పేజీలో వీడియోలు అన్ని వర్గాల నుంచి, ముఖ్యంగా హై క్లిక్ రేట్‌తో ఉన్నవి కనిపించేవి. గత కొంతకాలంగా యూజర్ల అలవాట్లు మారుతూ వస్తున్నాయి.యూట్యూబ్ అధునాతన రికమెండేషన్ అల్గారిథమ్‌లు హెూమ్‌పేజీల ద్వారా ట్రెండింగ్ కంటెంట్‌ను నేరుగా అందిస్తుండడంతో ట్రెండింగ్ పేజీకి ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం యూజర్లు షార్ట్స్, కమ్యూనిటీ పోస్టులు, సెర్చ్ సజెషన్స్ ద్వారా ట్రెండ్స్‌ను ఫాలో అవుతున్నారు. ఈ నేపథ్యంలో ట్రెండింగ్ పేజీ స్థానంలో, యూట్యూబ్ చార్ట్స్, కస్టమైజ్ చేసిన రికమెండేషన్‌లపై యూట్యూబ దృష్టి పెట్టనున్నది. ఈ చార్ట్స్ విభాగాల వారీగా ట్రెండింగ్ కంటెంట్‌ను అందించనుండగా.. యూజర్లకు మరింత నిర్దిష్టమైన కంటెంట్ డిస్కవరీ అనుభవాన్ని అందించనున్నది. అదనంగా, క్రియేటర్‌లకు సహాయం చేసేందుకు యూట్యూబ్ స్టూడియోలోని ఇన్‌స్పిరేషన్ ట్యాబ్ తదితర ఫీచర్స్‌ను కొనసాగించనున్నది. ఇవి కొత్త ట్రెండ్‌లను గుర్తించడంలో సహాయపడనున్నాయి. కొత్త కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహించేందుకు 'హైప్' ఫీచర్ తదితర కొత్త టూల్స్‌ను యూట్యూబ్ పరిచయం చేయనున్నది.

# మళ్లీ టెస్టులు ఆడాలని ఉంది.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి

ఆస్ట్రేలియా పర్యటనలో సారథిగా చిరస్మరణీయ విజయాలు అందించిన అజింక్యా రహానేజట్టుకు దూరమై రెండేళ్లు కావొస్తుంది. అతడు చివరిసారిగా వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో వైట్ జెర్సీ వేసుకున్నాడు. దేశవాళీ టోర్నీలు, ఐపీఎల్‌లో అదిరిపోయే బ్యాటింగ్‌తో చెలరేగుతున్న ఈ మాజీ కెప్టెన్ మరోసారి టెస్టుల్లో ఆడాలనుకుంటున్నాడట. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వీడ్కోలుతో తనకు అవకాశం ఇవ్వాలని సెలెక్టర్లను కోరుతున్నాడు రహానే.ఇంగ్లండ్ పర్యటనతో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో పునరాగమనంపై ఆశలు పెంచుకుంటున్నాడు రహానే. తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే చాలు సుదీర్ఘ ఫార్మాట్‌లో మెరుపులు మెరిపిస్తానంటున్నాడీ 37 ఏళ్ల క్రికెటర్. ఈమధ్యే స్కై స్పోర్ట్స్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నాకు టెస్టు క్రికెట్ ఆడాలని ఉంది. ఇప్పటికీ నాకు సుదీర్ఘ ఫార్మాట్ అంటే చాలా ఇష్టం. అందుకే.. సెలెక్టర్లతో మాట్లాడేందుకు ప్రయత్నించాను. కానీ, వాళ్ల నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కమ్ బ్యాక్ కోసం



చూస్తున్న నాకు తలుపులు మూసేశారు' అని ఈ ముంబై సారథి వాపోయాడు.

# యూరోపియన్ దేశాలకు ట్రంప్ షాక్



30 శాతం టారిఫ్‌ను విధించిన అమెరికా అధ్యక్షుడు యూరోపియన్ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ షాకిచ్చారు. ఆయా దేశాల నుంచి దిగుమతవుతున్న వస్తువులపై 30 శాతం టారిఫ్‌ను విధిస్తున్నట్టు శనివారం ప్రకటించారు. దీంతో ఫ్రెంచ్, ఇటలీ, జర్మనీ, స్పానిష్ దేశాల నుంచి దిగుమతవుత్ను చీజ్, లెదర్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ ఉత్పత్తుల ధరలు మరింత పెరగనున్నాయి.ఈయూ దేశాలకు చెందిన ఉత్పత్తులపై 20 శాతం ప్రతీకార సుంకాలను విధించనున్నట్టు ఏప్రిల్ నెలలో ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో ఈ సుంకాన్ని 50 శాతానికి పెంచిన్న ట్రంప్..ఈసారి కాస్త కరుణించి 30 శాతానికి కుదించారు. ప్రతీకార సుంకాల విధింపుపై 27 మంది సభ్యులు కలిగిన ఈయూ ఎగ్జిక్యూటివ్ కమిషన్ అధ్యక్షుడు దీనిపై ఆశావాదంతో ఉన్నారు.యూరోపియన్ దేశాలు కూడా..అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు బదులుగా యూరోపియన్ దేశాలు కూడా అంతే స్థాయిలో పన్ను విధించడానికి సిద్ధమవుతున్నాయి. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న గొడ్డు మాంసం, వాహన విడిభాగాలు, బీర్లు, బోయింగ్ విమానాల తయారీలో వినియోగించే కీలక విడిభాగాలు సైతం అధికంకానున్నాయి.ప్రస్తుతం యూరోపియన్-అమెరికా దేశాల మధ్య 2024లో 1.7 ట్రిలియన్ యూరోలు(2 ట్రిలియన్ డాలర్లు) మేర వాణిజ్యం జరిగింది. సరాసరిగా రోజుకు 4.6 బిలియన్ యూరోల వాణిజ్యం జరిగినట్టు ఈయూ గణాంకాల శాఖ వెల్లడించింది. అమెరికా నుంచి యూరప్‌కు అత్యధికంగా క్రూడాయిల్, ఫార్మాస్యూటికల్స్, ఎయిర్‌క్రాఫ్ట్, ఆటోమొబైల్స్, మెడికల్, డయగ్నిస్టిక్ పరికరాలు అవుతున్నాయి. అలాగే యూరోపియన్ దేశాల నుంచి అమెరికాకు ఫార్మా స్యూటికల్స్, కార్లు, ఎయిర్‌క్రాఫ్ట్, కెమిక , అవుతున్నాయి.

# టాటా ఈవీలపై భారీ డిస్కౌంట్ రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్న సంస్థ




న్యూఢిల్లీ, జూలై 12: కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఆటోమొబైల్ దిగ్గజాలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకవైపు ధరలను పెంచుతూనే మరోవైపు రాయితీల రూపంలో కస్టమర్లను కొనుగోళ్ల వైపు ఆకర్షిస్తున్నాయి. దీంట్లోభాగంగా ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటర్స్..తన ఈవీ మాడళ్లపై రూ.50 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు ప్రకటించింది.ప్రస్తుతం సంస్థ కర్వ్ ఈవీ, హారియర్ ఈవీలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. స్వల్పకాలం మాత్రమే అందుబాటులోవుండనున్న ఈ ఆఫర్ ఎంపిక చేసిన నగరాల్లో అందిస్తున్నది. టాటా టియాగో ఈవీపై రూ.40 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపింది. దీంట్లో రూ.20 వేలు నగదు రూపంలో డిస్కౌంట్, మరో రూ.20 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద పొందవచ్చునని తెలిపింది.అలాగే టాటా పంచ్ ఈవీపై కూడా రూ.20 వేల నగదు ప్రయోజనాలు, మరో రూ.20 వేలు ఎక్స్ఛేంజ్ బోనస్ కింద లభించనున్నాయి. అలాగే మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందిన నెక్సాన్ మాడల్‌పై రూ.30 వేలు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంతోపాటు అదనంగా ఆరు నెలలపాటు ఉచితంగా చార్జింగ్, లాయల్టీ ప్రయోజనాలు కూడా అందిస్తున్నది. అలాగే కర్వ్ ఈవీపై రూ.50 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించింది. దీంతోపాటు ఆరు నెలలపాటు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్లలో ఉచితంగా చార్జింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

# కేటీఎం నయా బైకు..ప్రారంభ ధర రూ.3.03 లక్షలు

పుణె, జూలై 12: ప్రీమియం స్పోర్ట్స్ మోటర్‌సైకిళ్ల తయారీ సంస్థ కేటీఎం..దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. అడ్వెంచర్ ఎక్స్ 390 మాడల్‌ను ఆధునీకరించి మళ్లీ విడుదల చేసిందిరెండు రకాల్లో లభించనున్న ఈబైకు రూ.3,03,125, మరో మాడల్ రూ.3,52,825 ధరల్లో లభించనున్నది. ఈ ధరలు పుణె షోరూంనకు సంబంధించినవి. యాంటీ బ్రేక్ సిస్టమ్,



## బోల్డ్ కంటెంట్.. వర్జిన్ బాయ్స్ ఎలా ఉందంటే




వర్జిన్ బాయ్స్' టైటిల్ రిలీజ్ అయినప్పటి నుంచి సినిమాకు క్రేజ్ పెరిగింది. టైటిల్‌ను బట్టి ఈ సినిమాలో అసలు ఏముందో అనే చర్చ మొదలైంది. దానికి తగ్గట్టే సాంగ్స్, ట్రైలర్లు హాట్‌హాట్‌గా ఉండటంతో ఇంకాస్త బజ్ పెరిగింది. ఇంకా 'మనీ రెయిన్ ఇన్ థియేటర్స్', 'టికెట్ కొట్టు %-% ఐఫోన్ పట్టు' కాన్సెప్ట్‌లతో ప్రేక్షకుల దృష్టిని సినిమా వైపు మళ్లించారు మేకర్స్. గీతానంద్, మిత్రాశర్మ, శ్రీహాన్, రోనీత్, జన్నీఫర్, అన్షుల, సుజిత్ కుమార్ అభిలాష్ కీలక పాత్రలు పోషించారు. దయానంద్ దర్శకత్వంలో రాజా దారపునేని నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుందో చూద్దాం.ఆర్య (గీతానంద్), డుండీ (శ్రీహాన్), రోనీ (రోనీత్) బీటెక్ స్టూడెంట్స్. ముగ్గురూ వర్జిన్స్. తమ క్లాస్‌మేట్ ఇచ్చిన పార్టీలో చైల్డ్ హుడ్ ఫ్రెండ్ (కౌశల్ మంద) ఓ ఛాలెంజ్ విసురుతాడు. డిసెంబర్ 31లోపు వర్జినిటీ కోల్పోవాలన్నది అతని ఛాలెంజ్. సరయు (మిత్రా శర్మ)ను ఆర్య ప్రేమిస్తాడు. ఆ అమ్మాయి క్లాసికల్ డ్యాన్సర్. కాలేజీలో డ్యాన్స్ కాంపిటీషన్ కోసం రాధాకృష్ణులుగా సరయు, ఆర్య సెలెక్ట్ అవుతారు. లైలా (జెన్నిఫర్)తో డుండీ ప్రేమలో పడతాడు. రోనీకి ఓ అమ్మాయి (అన్షులా ధావన్) సెట్ అవుతుంది. ముగ్గురు అబ్బాయిలకు ప్రేమలో ఆ అమ్మాయి ఎటువంటి పరీక్షలు పెట్టారు? వాళ్ళ మధ్య దూరం పెరగడానికి కారణం ఏంటి? డిసెంబర్ 31లోపు తాము ప్రేమించిన అమ్మాయిలతో ఆ అబ్బాయిలు శారీరకంగా కలిశారా? లేదా? అనేది కథవిశ్లేషణ:తెలుగులో అడల్ట్ కామెడీ సినిమాలు అరుదుగా వస్తుంటాయి. ఒకరిద్దరు దర్శకులు మినహా మన దర్శకులు హద్దు దాటకుండా సినిమాలు చేస్తారు. బోల్డ్ కథల వైపు మన దర్శకులు పెద్దగా వెళ్లరు. అయితే 'వర్జిన్ బాయ్స్'తో అదే చేసి చూపించాలని ముందే డిసైడ్ అయినట్లున్నారు దర్శకుడు దయానంద్. తమ సినిమా పెద్దల కోసమే అని ముందు నుంచే ప్రమోట్ చేసుకున్నారు. యువత నేపథ్యంలో సాగే కథ ఇది. కాలేజీలో కొత్తగా చేరిన యువతలో చాలా మందికి గర్ల్‌ఫ్రెండ్ ఉండాలని, వర్జినిటీ కోల్పోవాలని కోరిక ఉంటుంది. అదే మెయిన్ పాయింట్‌గా తీసుకుని దర్శకుడు ఈ సినిమా తీశారు. వర్జినిటీ కోల్పోవడానికి సిద్ధమైన ముగ్గురు యువకుల కథను ఆసక్తికరంగా తెరకెక్కించారు. ఇలాంటి కథలో అడల్ట్ కంటెంట్ ఎంత ఉన్న చివర్లో ఓ సందేశం వదలడం కామన్.ఈ సినిమా విషయంలో కూడా అదే జరిగింది. సినిమా ప్రారంభం నుంచి క్లైమాక్స్ ముందు వరకూ గ్లామర్, డబుల్ మీనింగ్ డైలాగ్‌లతో నడిపించారు. అయితే కథకు తగ్గట్లుగా అక్కడక్కడ బోల్డ్ జోక్స్, స్కిన్ షో బాగానే ఉంది. కాకపోతే రైటింగ్‌లో బలం లేకపోవడంతో సాదాసీదాగా సినిమా సాగుతుంది. కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులను విసిగిస్తాయి. అయితే ఓ సెక్షన్ ఆడియన్స్ ఏదైతే కోరుకుని సినిమాకు వెళ్తారో అలాంటి వారికి మాత్రం ఈ సినిమా బాగా కనెక్ట్ అవుతుంది. ఇప్పటికే తెలుగులో చూసిన కొన్ని సినిమాలు ఈ సినిమాలో కనిపిస్తాయి. దర్శకుడు ఎలాంటి మొహమాటాలు పెట్టుకోకుండా అడల్ట్ జోక్స్, హీరోయిన్స్ గ్లామర్ మీద నమ్మకం పెట్టుకున్నారు. ఛాన్స్ దొరికిన ప్రతి సన్నివేశంలో గ్లామర్ హద్దులు మీరి చూపించారు. ఫైనల్‌గా వర్జినిటీ కోల్పోవడం కంటే నిజమైన ప్రేమే ముఖ్యమనే సందేశంతో ఫినిషింగ్ ఇచ్చారు.నటీనటుల విషయానికొస్తే..ఆర్య పాత్రలో గీతానంద్ ఫర్వాలేదనిపించారు. హీరోయిజం కోసమే అన్నట్లు బలవంతంగా అతనికి ఓ ఫైట్ ఇచ్చారు. మిత్రా శర్మ నటన గురించి పెద్దగా మాట్లాడుకోవల్సిన పనిలేదు. గ్లామర్‌కే పరిమితమైంది. జెన్నిఫర్, అన్షులా బాగానే చేశారు. అందాల ప్రదర్శనలో ఎక్కడా తక్కువ చేయలేదు. శ్రీహాన్ నటన ఓవర్‌గా అనిపించినా కాస్త హాస్యం పంచాడు. మిగతా ఆర్టిస్ట్‌లు ఓకే అనిపించారు. స్మరణ్ సాయి సంగీతం ఫర్వాలేదనిపించింది. బ్యాగ్రౌండ్ స్కోర్ మాత్రం బావుంది. ఎడిటింగ్ కూడా ఓకే.. సినిమాటోగ్రఫీ కొంత వరకూ సినిమాకు ఎసెట్. నిర్మాత బాగానే ఖర్చు పెట్టారు. దర్శకుడు దయానంద్ బోల్డ్ కథను ప్రేక్షకులకు చెప్పాలనుకున్నాడు అదే స్క్రీన్ మీద చూపించాడు. బోల్డ్ జోక్స్ కూడా బాగానే వేశాడు. యువతే టార్గెట్‌గా ఈ సినిమా తీశారు. అడల్ట్, బోల్డ్ కంటెంట్ కోరుకునే వారికి ఈ సినిమా సంతృప్తినిస్తుంది.

## విలక్షణమే కోటకు సలక్షణం



కోట శ్రీనివాసరావు (%ఖశ్మీ ాతీఱఅఱఖుఱ ఖుశీ%) ఇక లేరు అన్న వార్త తెలుగువారిని విషాదంతో ముంచెత్తింది. కోట శ్రీనివాసరావు విలక్షణమైన అభినయాన్ని తలచుకొని కొందరు ఆయనను మరో నాగభూషణంగా అభివర్ణించారు. కొందరు రావు గోపాలరావుతోనూ, మరికొందరు నూతన్ ప్రసాద్ తోనూ పోల్చారు. నిస్సందేహంగా కోటతో పోల్చిన వారందరూ ప్రతిభావంతులే. బహుశా, కోట కొన్ని చిత్రాలలో అంతకు ముందు వారు ధరించిన తరహా పాత్రలు పోషించి ఉండవచ్చు. అందువల్ల జనం ఆ మహానటులతో కోటనూ పోల్చారేమో అనిపిస్తుంది. పలువురిని అనుసరించినా, కోట తనకంటూ ఓ ప్రత్యేకమైన బాణీని ఏర్పరచుకున్నారు. వందలాది విలక్షణమైన పాత్రలకు తన సలక్షణమైన అభినయంతో ప్రాణం పోశారు. అందువల్ల కోట తీరే వేరుగా నిలచింది. అలా ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించారు కోట.నాగభూషణం లాగా కామెడీని మిళితం చేసి పలు చిత్రాలలో కోట విలన్ గా మెప్పించారు. ఆయన లాగే కొన్ని సినిమాల్లో లేడీ గెటప్ లోనూ మురిపించారు కోట. అయితే 'రెండిళ్ళ పూజారి'లో థర్డ్ జెండర్ గా నటించి కోట అలరించిన తీరును ఎవరూ మరచిపోలేరు. రావు గోపాలరావు లాగా కూడా సీరియస్ గా కొన్నిసార్లు, కామెడీతో మరికొన్ని మార్లు ప్రతినాయక పాత్రలు ధరించి ఉండవచ్చు. కానీ, తన గాత్రంతో వైవిధ్యం ప్రదర్శించారు కోట. నూతన్ ప్రసాద్ లాగా వాచికాభి నయంతో కోట కూడా మైమరపించారు. అయితే తెలుగునేలపైని యాసలన్నిటినీ అచ్చు ఆ ప్రాంతాల్లోని వారు మాట్లాడే తీరునే వల్లించి జనం మనసులు గెలిచారు కోట. 'సెగట్రీ…' అంటూ రావు గోపాలరావులాగే కోట అభినయించిన దాఖలాలూ ఉన్నాయి. రావు గోపాలరావుకు మల్లె రాజకీయాల్లోనూ రాణించిన వైనమూ కోటలో కనిపిస్తుంది. అయితే ఎవరిని అనుసరించినా, వారి పంథాను మాత్రం అనుకరించకుండా తనకంటూ ఓ ప్రత్యేక బాణీ ఏర్పరచుకున్నారు కోట. అందువల్లే కోట ఇకలేరన్న వార్త తెలియగానే ఇంతమంది మహానటులను గుర్తు చేసుకోవలసి వచ్చింది. వారి సరసన కూర్చోదగ్గ మేటి నటుడు కోట. అందులో ఏ మాత్రం సందేహం లేదు.'ప్రతిఘటన'లో కాశయ్య పాత్రలో కోట అభినయం చూసి, కొందరు నటులు గుర్తుకు రావచ్చు. అయితే "హై కమాండ్ నడిగి చెబుతా…" అని తనదైన వాచకంతో సాగిన కోట నటన … కాదు ఇతను ప్రత్యేకం అనిపించక మానదు. పిసినారి పాత్రల్లో పైన పేర్కొన్న నటులందరూ అలరించారు. కానీ, గుమ్మానికి కోడిని వేలాడ దీసి 'చికెన్ బిర్యానీ' తింటున్నంత ఎక్స్ ప్రెషన్ ఇచ్చారే – ఆ సీన్ లో ఆయనకంటే సీనియర్ గా జంధ్యాల సినిమాల్లో కనిపించిన సుత్తి వీరభద్రరావును సైతం పక్కకు నెట్టి మార్కులు పట్టేసిన తీరును మరచిపోగలమా? 'శ్రీకనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'లో యెల్లా పాపారావు పాత్రలోనూ కొందరిలా కనిపిస్తారు. కానీ, వారందరికంటే భిన్నంగా వాగ్ధాటితో తన బాణీ వేరని తేల్చి పారేస్తారు. 'శివ'లో కితకితలు పెట్టకుండానే మాచిరాజు పాత్రను రక్తి కట్టించారే – అది చూడగానే అది కదా విలక్షణమంటే అనిపించక మానదు. జంధ్యాల 'జయమ్ము నిశ్చయమ్మురా'లో సినిమా పిచ్చి పటేల్ గా నటించిన కోటను చూశాక అసలు నిన్ను ఇతరులతో పోల్చలేమయ్యా అని అంగీకరించేస్తారు.ఇక తెలుగునాట 'దెబ్బలతో అబ్బా' అనిపించేలా నవ్వించారు కోట. ఆయనను హీరోలు కొట్టినప్పుడు నవ్వులు పూసేవి. అలాగే కోట, బాబూ మోహన్ కలసి 'తన్నుల'తో టన్నుల కొద్ది హాస్యాన్ని తెలుగువారి సొంతం చేసిన తీరునూ మరచిపోగలమా? అంతకు ముందు కొందరు మహానటులు మాయల ఫకీర్లుగా రక్తి కట్టించారు. వారి వికృత వేషధారణ చూసి జనం జడుసుకున్నారు కూడా! అంత కంటే విలక్షణంగా 'గణేశ్' చిత్రంలో వికృతరూపంతో విలనీని పండించిన కోటకు జనం జేజేలు కొట్టకుండా ఉండలేకపోయారు. కాసులకోసం ఏమైనా చేసే కక్కుర్తి వెధవల పాత్రల్లోనూ కోట అలరించిన తీరు అనితరసాధ్యమే అనిపిస్తుంది. 'ఆమె'లో అలాంటి పాత్రతోనే విధవరాలయిన కొడుకు భార్యనే డబ్బుల కోసం సొంతం చేసుకోవాలని చూసే పాత్రలోనూ కోట మెప్పించారు. ఆ పాత్రలో కోట మెప్పించక పోతే, కట్టుకున్న పెళ్ళామే అతడిని నరికి పారేస్తుంటే 'అలా జరగాల్సిందే… 'అని జనం కసిగా అనేవారు కారు.కేవలం కితకితలు పెట్టి నవ్వించడం వల్లో, భయపెట్టి ప్రతినాయక పాత్రలు ధరించడం వల్లో కోటను మహానటుడు అంటే అది కొంతే అవుతుంది. ఆయనలోని మరోకోణం పలు చిత్రాలలో కన్నీరూ పెట్టించింది. "లిటిల్ సోల్జర్స్, ఆ నలుగురు" సినిమాలు అందుకు నిదర్శనం. కోటలోని విలక్షణానికి రంకెలు వేస్తూ 'నంది' ఆయన ఇంట ఎనిమిది సార్లు వచ్చి చేరింది. నాలుగు సార్లు బెస్ట్ విలన్ గా, మూడు సార్లు బెస్ట్ కేరెక్టర్ యాక్టర్ గా, ఓ సారి బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా నంది అవార్డులను సొంతం చేసుకున్నారు కోట. ఆయన ఇక లేరు అన్న వార్త అభిమానులను ఆవేదనతో ముంచెత్తక మానదు. కానీ, ఆ నటనల కోట ఏనాడూ బీటలు వారదు. భవిష్యత్ లోనూ చెక్కుచెదరని దుర్గంలా నిలచే ఉంటుంది. శ్రీనివాసరావు ధరించిన వందలాది విలక్షణమైన పాత్రలు ఆ కోటను పరిరక్షిస్తూనే ఉంటాయి.

## మీ పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలి.

తమిళనాడు రాష్ట్రంలో అజిత్ కుమార్ అనే సెక్యూరిటీ గార్డు కస్టోడియల్ డెత్ సంచలనం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ ఆదివారం చెన్నైలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో 'తమిళగ వెట్రి కళగంపార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రం నుంచి తమకు కావాల్సింది సారీ కాదని, న్యాయమని అన్నారు.నిరసన కార్యక్రమంలో నటుడు విజయ్ నల్ల చొక్కా ధరించారు. చేతిలో 'సారీ కాదు, మాకు న్యాయం కావాలి' అని రాసిపెట్టి ఉన్న ప్లకార్డును పట్టుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమంలో పాల్గొన్న టీవీకే శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి ఎక్కువగా సారీ అనే సమాధానమే వినిపిస్తోందని విమర్శించారు. అన్నా యునివర్సిటీ కేసు నుంచి అజిత్ కుమార్ కేసు వరకు డీఎంకే పాలనలో ఇంకా ఎన్ని దారుణాలు చూడాలని ప్రశ్నించారు.కోర్టులే జోక్యం చేసుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రభుత్వంతో పనేముంది, ముఖ్యమంత్రితో అవసరం ఏముందని విజయ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతుడు అజిత్ కుమార్ పేద కుటుంబం నుంచి వచ్చిన యువకుడని, ఈ ఘటన అనంతరం సీఎం సారీ చెప్పారని అన్నారు. డీఎంకే పాలనలో ఇప్పటివరకు 24 మంది కస్టడీలో



మరణించారని, వారందరికి కూడా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.అజిత్ కుమార్ కుటుంబానికి ఇచ్చినట్లే ఆ బాధిత కుటుంబాలకు కూడా పరిహారం ఇవ్వాలన్నారు. కాగాశివగంగై జిల్లా తిరుప్పువనం సమీపంలోని మడపురంలో భద్రకాళియమ్మన్ ఆలయానికి ఇటీవల వచ్చిన ఇద్దరు మహిళా భక్తుల నగలు పోయాయి. ఈ కేసులో ఆలయ సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న అజిత్‌కుమార్‌తో సహా పలువురిని పోలీసులు విచారించారు. ఈ క్రమంలోఅజిత్‌ను చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది.దాంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రస్తుతం ఈ కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (%జదీ×%) విచారిస్తోంది. అజిత్ ఒంటిపై 44 గాయాలున్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. పోలీస్ కస్టడీలో అతడు తీవ్రమైన హింసకు గురైనట్లు వైద్యులు తెలిపారు. గుండె, కాలేయం లాంటి అంతర్గత భాగాల్లో తీవ్ర రక్తస్రావం అయినట్లు వెల్లడించారు.

## సూపర్ మ్యాన్ ఎలా ఉందంటే


విశ్వవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న భారీ హాలీవుడ్ చిత్రం సూపర్‌మ్యాన్: లెగసీ శుక్రవారం వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. ఇప్పటికే చాలా దేశాల్లో పెయిడ్ ప్రీమియర్స్, నైట్ షోలు పడగా మన దేశంలోనూ చాలా ప్రాంతాలలో షోలు పడిపోయాయి. ఓ బాలీవుడ్, టాలీవుడ్ స్ట్రెయిట్ భారీ చిత్రం థియేటర్‌కు వచ్చిందా అనే రేంజ్‌లో 1000కి పైగా థియేటర్లలో విడుదలై ఇండియన్ బాక్సాఫీసును షాక్ గురి చేస్తోంది. ఈ సినిమా నుంచి డేవిడ్ కోరెన్‌స్వెట్ కొత్త సూపర్‌మ్యాన్‌గా కనపడనుండగా రాచెల్ బ్రాస్నహన్, నికోలస్ హౌల్ట్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో భారీ విజయవంతమైన చిత్రాలు సూసైడ్ స్క్వాడ్, గార్డియన్స్ ఆఫ్ ది గెలక్సీ సినిమాలను తెరకెక్కించిన జేమ్స్ గన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. మరైతే ఇప్పటికే ఈ చిత్రం చూసిన వారు ఎలాంటి రివ్యూలు ఇస్తున్నారో, ఇచ్చారో, వారి అభిప్రాయాలేంటో ఇక్కడ చూద్దాం.ఆరంభమే.. ఓ మిషన్‌లో పాల్గొని బాగా దెబ్బతిని పడి ఉన్న సూపర్ మ్యాన్‌ను చూయిస్తూ ఈ చిత్రం ప్రారంభం అవుతుంది. లూథర్ అనే వ్యక్తి ఎలాగైనా సూపర్ మ్యాన్‌కు ప్రజల్లో ఉన్న మంచి గుర్తింపును, ఫాలోయింగ్‌ను పూర్తిగా డిస్ట్రాయ్ చేసి అతన్ని నాశనం చేయాలని ప్రయత్నం చేసి అనేక కుట్రలతో ఓ వీడియో రిలీజ్ చేస్తాడు. దాంతో సూపర్‌మ్యాన్‌కు అంతటా చెడ్డ పేరు వస్తుంది. జనంలో తిరగలేని పరిస్థి ఏర్పడుతుంది. అదే సమయంలోప్రపంచాన్ని నాశనం చేసే శక్తులు రంగంలోకి దిగుతాయి. అందులో సూపర్ పవర్స్ ఉన్న విలన్ లవర్ సైతం ఉంటుంది. ఈ నేపథ్యంలో హీరో కోల్పోయిన తన పరువుని తిరిగి ఎలా సంపాదించుకున్నాడు, ఆ స్ట్రాంగ్ విలన్లను ఎలా అడ్డుకున్నాడనే పాయింట్‌తో సినిమా సాగుతుంది.%అయితే.. ఈ సినిమా




ఇప్పటివరకు వచ్చిన అన్ని సూపర్ మ్యాన్ మ్యాన్ చిత్రాలను మించి ఉందని, ఎక్కడా తప్పు పట్టడానికి, వేలెత్తి చూపడానికి అస్కారం లేకుండా ఉందని ఘంటాపథంగా చెబుతున్నారు. చాలా రోజుల తర్వాత అదిరిపోయే సూపర్ హీరో మూవీ వచ్చిందని, ఎక్కడా డిస్సపాయింట్ చేయదని, ఇంటిల్లి పాది చెబుతున్నారు. ముఖ్యంగా విలన్‌తో వచ్చే మొదటి సన్నివేశం, ఆపై హీరోయిన్‌తో రొమాన్స్, గొడవ సాన్లు ప్రేక్షకులను ఇట్టే ఆకట్టుకుంటాయని వారి పాత్రలు హైలెట్‌గా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. అదేవిధంగా హీరో కుక్క క్రిప్టో సైతం మంచి మార్కులు కొట్టేస్తుందని పిల్లు బాగా ఇష్ట పడతారని అంటున్నారు.ఇక అన్నింటికి మించి విజువల్ ఎఫెక్ట్స్ మోస్ట్ అడ్వాన్స్‌గా, అద్భుతంగా ఉన్నాయని, ఇటీవల ఇంత ఫర్ ఫెక్ట్ గ్రాఫిక్స్ చూడలేదని, కలర్ కరెక్షన్ కూడా బాగా సెట్టయిందని అంటున్నారు. అంతేగాక హాక్ గర్ల్, మిస్టర్ టెర్రిఫిక్, గై గార్డన్ పాత్రలు ఆకట్టుకుంటాయని, మధ్యలో వచ్చే జస్టిస్ లీగ్ మెంబర్స్, సర్‌ప్రైజ్ క్యామియోస్ మంచి ఎనర్జీ ఇస్తామని పోస్టులు పెడుతున్నారు. యాక్షన్ సన్నివేశాలు, వాటిని చిత్రీకరించిన విధానం నభూతో అన్న రీతిలో ఉన్నాయని, కేవలం యాక్షన్ కాకుండా ఫ్యామిలీ అంతా కలిసి మిస్ చూడాల్సిన అని ఈ మధ్య మంచిసిని మారాలేని చూస్తే స్టన్ అవుతారంటూ సూపర్‌మ్యాన్: లెగసీ ఆకాశానికెత్తేస్తూ ంది ట్వీట్లు చేస్తున్నారు.

## ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయిన నటి అనసూయ

ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్ ఆన్‌లైన్ షాపింగ్‌లో మోసపోయింది. 'ట్రఫుల్ ఇండియా' అనే ఆన్‌లైన్ క్లాతింగ్ వెబ్‌సైట్ ద్వారా కొన్ని దుస్తులను ఆర్డర్ చేసింది ఈ అమ్మడు. వీటికి ముందుగానే డబ్బులు చెల్లించింది. అయితే ఆర్డర్ పెట్టి నెల రోజులు గడుస్తున్నా ఇంకా డెలివరీ అవ్వకపోవడంతో పాటు రీఫండ్ కూడా రాకపోవడం పట్ల అనసూయ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.ఇది దోపిడీతో సమానం అని పేర్కొన్న అనసూయ.. అనసూయ ఇంటర్ సెకండియర్ చదువుతున్నప్పుడు ఎన్‌సీసీ క్యాంప్ లో సుశాంక్ భరద్వాజ్ ఆమెను పెళ్లి చేసుకుంటానని ప్రపోజ్ చేసాడు, కానీ అప్పుడు అంగీకారం తెలుపని ఆమె ఏడాదిన్నర తర్వాత మళ్లీ ఎన్‌సీసీ క్యాంప్‌లో భరద్వాజ్‌తో స్నేహం కాస్త ప్రేమగా మరి తొమ్మిదేళ్ల పాటు ప్రేమించుకున్న తరువాత పెద్దల అంగీకారంతో ఆమెకు 2010లో సుశాంక్ భరద్వాజ్ తో వివాహమయింది.వారికి ఇద్దరు పిల్లలు. సుశాంక్ ఫైనాన్సర్, ఇన్వెస్ట్‌మెంట్ ప్లానర్.జీవితఆమె సాక్షి టెలివిజన్ లో న్యూస్ రీడర్‌గా పని చేసిన తరువాత జబర్దస్త్ (హాస్య ప్రదర్శన) లో టెలివిజన్ వ్యాఖ్యాతగా చేరింది. ఆ షో అనసూయ జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకొని వచ్చింది. తరువాత ఆమెకు సోగ్గాడే చిన్నినాయనా చిత్రంలో అక్కినేని నాగార్జున తో కలసి నటించే అవకాశం వచ్చింది. తరువాత అదే సంవత్సరం క్షణం ఒక ప్రధాన పాత్రలో నటించింది టెలివిజన్ వ్యాఖ్యాతగా ఆమె అనేక



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com